18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 29 డిసెంబర్ 2024 | పేజీలు 14

రైతులు, విద్యుత్ గురించి మాట్లాడే

# నైతిక హక్కు వైసీపీకి లేదు..

1లక్షా 29వేల కోట్లు మీ హయాంలో ప్రజలపై భారం మోపారు,.

మీరు చేసిన పాపాలన్నీ.. ప్రజలకు శాపాలుగా మారుతున్నాయి...?

6నెలల్లోనే రైతులకు ఎంత మంచి చేశామన్నది వారినే అడగండి..

వైసీపీ నిరసనలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం..



రామగిరి మేజర్ న్యూస్: అధికారంలో ఉండగా రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా.. విద్యు త్ రంగాన్ని సర్వ నాశనం చేసిన వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విద్యుత్ ఛార్జీలపై వైసీపీ శుక్రవారం నిర్వహించిన నిరసనలపై ఆమె తీవ్రంగా స్పందించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో

మిగతా 2లో

# బోల్తా కొట్టిందిలే..

# నకిల్ షో!

చివరి నిమిషం వరకు ఆగని ప్రయత్నాలు

అయోమయంలో స్పాన్సర్స్

అధికారుల మూకీ ఆదేశాలంటూ మరోచోటికి స్టేజి ఫిరాయింపు ?

రూ. కోట్ల వసూళ్ల సొమ్ముతో నిర్వాహకుడు పరారీకి సన్నాహాలు?

ఆయన వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్ అయితే నేమి ఇంజనీర్‌గా అవతారమెత్తాడు. ఎన్నో చేయకూడని పనులు చేస్తూ ప్రజలను మోసం చేయడం బాగా నేర్చుకున్నాడు. సంపాదనేధ్యేయంగా ప్రజా మోసమే పరమావధిగా హార్మోని సిటీలో బిల్డర్‌తో కలిసి ఈయన చేసిన మోసాలు అనిర్వచనీయం. ఆ మోసాల్లో ఒకటి చిన్నారుల పేరుతో నిర్వహిస్తున్న ఫ్యాషన్ షో. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా చిల్డ్రన్ ఫ్యాషన్ షో అంటూ అనంత నగరంలోని పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ముఖ్య అతిథులుగా వీరంతా ఆ షోకి హాజరవుతున్నారు అంటూ పలువురు స్పాన్సర్స్ వద్ద, చిన్నారుల తల్లిదండ్రుల వద్ద వసూళ్ల దందాకు సాహసించిన విషయం 'మేజర్ న్యూస్' చెవిలో పడింది.




అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్: అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా కూపి లాగగా ఈ చిల్డ్రన్ షో నిర్వహణ పేరుతో రూ. కోట్లు వసూలు


(మేజర్ న్యూస్ ఎఫెక్ట్)

చిన్నారుల ఫ్యాషన్ షోకు అనుమతి లేదోచ్...

కిల్ కిల్ "నఖిల్ 840" !!

చేసినట్లు తెలిసింది. అంతే ఇంకేముంది చిన్నపిల్లల జీవితాలతో చెలగాటం అంటూ 'మేజర్ న్యూస్ ' రెండు వరుస కథనాల దెబ్బకు ఆ చిన్నారుల ఫ్యాషన్ షో అనుమతిని నిరాకరించారు సంబంధిత అధికారులు. అయినా మన నకిల్ ప్రయత్నాలు షో ముందు రోజు అర్ధరాత్రి వరకు సాగినట్లు తెలిసింది. సంబంధిత అధికారుల నుండి

మిగతా 4లో




# నిండా నిర్లక్ష్యం

పెద్దాసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు

గైనిక్ విభాగంలో ఇష్టానుసారంగా వ్యవహారం

బయటి వ్యక్తులు వసూళ్లకు పాల్పడుతున్న పట్టించుకోని వైనం

బాధితురాలు కేస్ షీట్ మాయం

ఆలస్యంగా చేరుకున్న ఆసుపత్రి యాజమాన్యం

కమిటీ వేసి చేతులు దులుపుకున్న ఉన్నతాధికారులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనం పెద్ద ఆసుపత్రిలో ఘరానా మోసం తో గైనిక్ విభాగంలో నిండా నిర్లక్ష్యం మరోసారి దర్శనమిచ్చింది. గత రెండు నెలల క్రితం గైనిక్ విభాగంలో చిన్నారి మిస్సింగ్ అయిన ఉదంతా మరువకముందే శనివారం తాడిపత్రి ప్రాంతానికి చెందిన సి వెంకటమ్మ అనే లబ్ధిదారుకు సంబంధించి కేస్ సీట్ మాయం అయింది. ఆమె కు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 12000 జమ అవుతాయని బోయ శివయ్య అనే వ్యక్తి 2000 తన ఫోన్ పే కు వేయించుకున్న సంఘటనకు సంబంధించి వార్తా కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించాల్సిన అధికార యంత్రాంగం హడావుడి చేశారు. అనంతరం సంబంధిత బాధితురాలికి సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు తహతహలాడారు. తీరా చూస్తే కేస్ షీట్ మిస్సయింది.

మిగతా 2లో

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి



పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూల మూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి

మిగతా 03

కూటమి పాలనలో

# సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగం



బీటీ ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం.

ఎంపీ అంబికా, ఎమ్మెల్యేలు కాలవ, అమిలినేని.

రాయదుర్గం, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణ యుగం సంతరించుకోనుంది. అందులో భాగంగానే రూ.968 కోట్ల నిధులతో జీడిపల్లి, బిటిపి రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, రాయదుర్గం, కళ్యాణదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్ర బాబు రైతులకు భరోసా ఇచ్చారు.

మిగతా 03



# కూటమి పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగం

▸▸ మొదటి పేజీ తరువాయి

రాయదుర్గం నియోజకవర్గం లోని గుమ్మగట్ట మండలం భైరవాని తిప్ప ప్రాజెక్ట్ నుండి రెండు నియోజకవర్గాల లోని కుడి, ఎడమ కాలవల ఆయకట్టు రైతులకు శనివారం వారు లాంఛనంగా సాగునీటిని విడుదల చేశారు. అదేవిధంగా మత్స్యకారుల అభ్యున్నతి కోసం 6 లక్షల చేపపిల్లలను ప్రాజెక్టు లో వదిలి చేపల పెంపకానికి శ్రీకారం చుట్టారు. అనంతరం బీటీపి డ్యాం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికలో ఆయకట్టు రైతులతో సాగునీరు వాడకం పై సమీక్ష జరిపారు. బీటీపీ రిజర్వాయర్ లో ఉన్న రెండు టీఎంసీల నీటిని రైతులు యాజమాన్య పద్ధతుల ద్వారా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. గత జగన్ ప్రభుత్వం లో అసత్య హామీలతో కృష్ణా జలాలు తెస్తున్నామంటూ ఐదేళ్ల పాటు రైతులను వంచించడం తోనే కాలయాపన చేశారని విమర్శించారు. రాయదు ర్గం, కళ్యాణదుర్గం పై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమితమైన ప్రేమ ఉందని, ఆ ప్రేమతోనే అభివృద్ధికి సహకరిస్తూ నిధులను విడుదల చేస్తున్నారని కొనియాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు అండదండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అందించడంలో



ముందంజలో ఉందన్నారు. గత వైసిపి పాలనలో పంటలు పండించేందుకు సాగునీరు లేకపోవడంతో పక్క రాష్ట్రాలకు వెళ్లి రైతులు జీవించే పరిస్థితి నెలకొందని, అలాంటి అసమర్థులు నేడు మాపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. కూటమి పాలనలో కేవలం ఆరు నెలల్లోనే ఇచ్చిన హామీల ను క్రమపద్ధతిలో అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చే ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకు డు కురుబ మంజు నాథ, జలవనరుల శాఖ ఈఈ అబ్దుల్ షమీ, డీఈలు బలరాముడు, దామో దర్, మత్స్య శాఖ ఎఫ్ డీఓ లక్ష్మీ నారాయణ, పక్కీర య్య, ఆర్డీఓ వసంతబాబు, జలవనరుల శాఖ ఏఈలు హరీష్, సాయిరాం, అనిల్, ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కాలవ నాగరాజు, బుడిమేపల్లి సుభాన్, కమిటీ సభ్యులతో పాటు ఆయకట్టు రైతులు, టీడీపీ మండల కన్వీనర్ గిరిమల్లప్ప, మత్స్యకార సంఘం అధ్యక్షులు శ్రీరాములు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పల్లకిలో కొలువుదీర్చారు. సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి తదుపరి ఉత్సవమూర్తులను భాజా భజంత్రీల నడుము ఆలయము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. నరసింహస్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపములో కొలువు ధీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్తభక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు, దండా వెంకటేశులు సమస్త భక్తజనం పాల్గొన్నారు.

# భూవివాదాల పరిష్కారమే లక్ష్యంగా... రెవెన్యూ సదస్సులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూవివాదాల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల నిర్వహణకు చర్యలు చేపట్టిందని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. శనివారం మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల రెవెన్యూ గ్రామంలో తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా సంబంధిత అధికారులతో కలిసి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో డిసెంబర్ 6 నుంచి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలో భూములకు సంబంధించి అన్ని రకాల రికార్డులను ప్రదర్శనలో ఉంచారు. భూ సమస్యలు, వివాదాలకు సంబంధించి వాటిపై బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలకు రెవెన్యూ సిబ్బంది సంబంధిత రసీదులను అందజేశారు. అర్జీలను తమ పరిధిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే ఉప తహశీల్దార్ పవన్ కుమార్, ఆర్ఐ రామకృష్ణ, దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారి కె విజయ్ కుమార్, వీఆర్వోలు వెంకట నాయుడు, తలారి గోపాల్, నాగన్న, గ్రామ సర్వేయర్లు అనిల్, జయరాం, మహబూబ్ బాషా, శ్రీకాంత్, రహీం, సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, సర్పంచ్ అంజలి, తెదేపా నాయకులు పయ్యావుల ప్రభాకర్, ఎంపీటీసీ శ్రీనివాసులు, ఎల్లప్ప, వెంకటేశులు, మాజీ సర్పంచులు ఎర్రి స్వామి, మునిస్వామి, మాజీ ఎంపీటీసీ వన్నూరప్ప, వీరన్న, సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక స్థలముకు హద్దులు చూపించిన రెవెన్యూ అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామం నందు రెవెన్యూ సదస్సులో గ్రామ ప్రజలు స్మశాన వాటికకుగతంలో స్థలం ఇవ్వడం జరిగిందని ఆ స్థలముకు హద్దులు లేవని, హద్దులు చూపించాలని గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ షర్మిలకు అర్జీ ఇవ్వడం జరిగింది. అందువలన శనివారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో 260 /2 సర్వే నంబర్లు 1.24 ఎకరాల స్థలమును సర్వే చేసి స్మశాన వాటికకుహద్దులు చూపించడం జరిగిందని గ్రామ సర్వేయర్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు శంకర్ రెడ్డి, హనుమంతప్ప, లోకేశ్ రెడ్డి, తిప్పే స్వామి రవి, గోపి, మారెప్ప, కుల్లాయప్ప, తిమ్మప్ప దేవదాసు, ఆనంద్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

## భూ సమస్యలను తీర్చేదిశగా ప్రయత్నం

## ఇన్‌చార్జి తహసీల్దార్ మహబూబ్ బాషా



**రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కూడేరు సర్పంచ్ లలితమ్మ**

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ఆవరణంలో శనివారం రోజున ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ మేనుగా లలితమ్మ హాజరయ్యారు. ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రజల నుండి అర్జీల రూపంలో వచ్చినటువంటి వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత మేరకు రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తారని గతంలో భూ సమస్యలలో ఇబ్బందులు ఉన్నా వాటిని పూర్తిగా పరిశీలించి భవిష్యత్తులో సమస్యలు ఉత్పన్నం కాకుండా సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నిస్తారని తహశీల్దార్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మక నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈరెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు మొత్తం 67 అర్జీలు రాగా అందులో రాస్తా సంబంధించి 21 అర్జీలు (ఆర్ఓఆర్ఆర్) 6 అదేవిధంగా అసైన్మెంట్ 16, పెన్షన్ 22, ఇల్లు నిర్మాణం సంబంధించిన 2 వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ, తహశీల్దారు మహబూబాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి, మండల సర్వే హౌసింగ్ అధికారి అశోక్ గౌడ్, రెవిన్యూ సిబ్బంది.కూడేరు విఆర్ఓ రమేష్ స్వామి, విఆర్ఓ ఎర్రమ్మ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వతోముఖాభివృద్ధే అజెండా- టీడీపీ మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి, మేజర్ న్యూస్ :** సర్వతోముఖాభివృద్దే అజెండాగా కృషి చేద్దామని టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాల యంలో శనివారం ఎన్డీఏ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పామిడి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రజల మౌళిక సదుపాయాలకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. వర్గాలు వద్దని, అభివృద్ధే ముద్దన్నారు. టీడీపీ క్షేత్రస్థా యిలో బలోపేతంకు కృషి చేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం శ్రమించిన కొందరికి తగిన న్యాయం చేశామని, మిగిలిన వారికీ విడతల వారీగా తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వం చేసుకోవాలన్నారు. పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 3కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు. పామిడి పట్టణంను త్వరలోనే అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.

**పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు :** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని రామగిరి గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం, విలేజ్ క్లీనిక్ ఆవరణంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరికీ ప్రాణవాయువు ఎంతో అవసరమన్నారు. ఆ ప్రాణవాయువును అందించే మొక్కలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకరౌచౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, విభిన్న ప్రతిభావం తుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహ బూబాబాషా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం బహిరంగ సభకు హాజరుకాండి

## విశ్వ హిందూ పరిషత్ మరియు ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ హిమకర్ ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవహా లక్ష్మణ్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జనవరి 5వ తేదీ విజయవాడలోని హైందవ శంఖరావం బహిరంగ సభ జరుగుతుందని తమరు హాజరు కావాలని కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబుని విశ్వ హిందూ పరిషత్ వారు ఆహ్వానం పలికారు. అందులో భాగంగా విజయవాడ కు భహిరంగ సభకు రావడానికి బస్సులు ఏర్పాటు చేయాలనీ విన్నవించారు. వారి వినతి మేరకు రెండు బస్సులను మా నియోజకవర్గం నుండి సొంత నిధులతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే సహాయం చేసారని విశ్వ హిందూ పరిషత్ వారు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ వై పి రమేష్ విభాగ్ కార్యవాహ జగదీష్, విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, బిజెపి మాజీ రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యకారిని నరహరి, ఆర్ఎస్ఎస్ భౌతిక్ ప్రముఖ వీరేంద్ర, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# 30లోగా రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాచానుపల్లి ప్రాథమిక సహకార సొసైటీ ( పిఎసిఎస్) లో సభ్యత్వం పొందిన రైతులందరూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 30లోగా తమ పరిధిలోని గ్రామ సచివాలయాల్లో తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్న, త్వరలోనే ప్రాథమిక సహకార సొసైటీలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈనెల 30నే ఆఖరి గడువు అని, రైతులందరూ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

**ANANTHAPUR MUNICIPAL CORPORATION**

**EOI Tender Notice No. EOI 3/TO/2024-25**
**Expression of Interest Notice Dated 28-12-2024**

Name of Work: Expression of Interest (EOI) from Contractors/Agencies/NGO's for the catching and transportation of Stray Cows within the city limits. The purpose of this initiative is to ensure public safety, animal welfare and compliance with local regulations regarding stay livestock.

| | | |
|---|---|---|
| Issue of Tender Sehedule | : | 30-12-2024 from 10AM to 06-01-2025 upto 4.00 PM |
| Last Date/Time for recipt of Bids | : | 07-01-2025 @ 4.00 PM |
| Opening of Bids | | 07-01-2025 @ 4.30 PM |

The Commissioner Ananthapuramu Municapal Corporation reserves all rights to cancel, reject or postpone and to fix up any Special Conditions for the above work on administrative grounds so as to complete the targeted works with stipulated time.
**Note :** for any further details, Please contact Cell No.9849908168/9390252721

Sd/-
Commissioner, AMC

## పురాతనాలయంలో
# గుప్త నిధి తవ్వకాల ఆనవాళ్లు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసంపల్లి సమీపంలోని పురాతన శివాలయంలో గుప్తనిధుల తవ్వకఆనవాళ్లు బయటపడ్డాయి. మండల కేంద్రం నుండి అల్లాపురానికి వెళ్లే రహదారిలో నరసంపల్లి ప్రాంతంలో ఓపురాతన శివాలయం ఉంది. ఈ ఆలయంలో రెండు, మూడు రోజులుగా గుప్తానిధుల తవ్వకాల జరిగినట్లు ఆనవాళ్లు కనబడుతోంది. నరసంపల్లిగా పిలవబడి ఈ గ్రామంలో గతంలో కేవలం రెండు బ్రాహ్మణ కుటుంబలు ఆలయంలో నిత్యం పూజలు చేస్తూ నివసిస్తుండేవారు. అక్కడ కేవలం రెండుఇండ్లు ఉడటంతో ఓఅర్ధరాత్రి దోపిడీ దొంగల దాడిలో తీవ్రంగా గాయపడిన బ్రాహ్మణ కుటుంబలు కొన్ని సంవత్సరాలు క్రితం మండల కేంద్రానికి చేరుకున్నాయి. దీంతో అక్కడున్న శివాలయం పాడుబడిపోయింది. పురాతనంగా మారిన శివాలయంలో ఈ మధ్యకాలంలో కొందరు అసంఘిక కార్యకలాపాలకు వినియోగించు కుంటారని వినికిడి ఉంది. అయితే గత రెండు, మూడు రోజులుగా ఈ శివాలయంలో గుప్తనిధుల తవ్వకాలు జరిగాయి. శివలింగం ఉన్న గర్భగుడి మొత్తం దాదాపు 4, 5 అడుగుల లోతు వరకు తవ్వకాలు జరిగాయి. దీనిని పరిశీలిస్తే గుప్త నిధుల కోసం అక్కడున్న శివలింగాన్ని పేకలించి లోతు వరకు గుంతలు తోవడం జరిగింది.ఏది ఏమైనా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0ని సద్వినియోగం చేసుకోండి



**నగర ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన**

**క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్, మున్సిపల్ అధికారులతో సమావేశం**

**గతంలో జరిగిన నిర్మాణాలపై ఆరా తీసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**పీఎంఏవై అర్బన్ 2.0పై అవగాహన కల్పించాలని సూచన**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పట్టణ ప్రాంతాల్లో నివశిస్తూ పేదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ పీడీ శైలజ, మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, డిఈ మధుసూదన్ రెడ్డి అధికారులతో ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లలో జరిగిన ఇళ్ల మంజూరు, ప్రస్తుతం వాటి నిర్మాణాలు, ఎన్ని ఇళ్లు పూర్తి చేశారన్న వివారాల గురించి ఆరా తీశారు. ఇంకా ఎంత మంది ఇళ్లు లేని వారు ఉన్నారు.. వారు దరఖాస్తులు చేసుకున్నారన్నది తెలుసుకున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 వచ్చిన నేపథ్యంలో ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పథకం యొక్క ఉద్దేశ్యాన్ని అలాగే ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన , అల్ప ఆదాయ, మధ్య తరగతి కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కేంద్రం ప్రధాన మంత్రి ఆవాస్ యోజనను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పుడు ఈ పథకం రెండో దశ పీఎంఏవై -2.0ని ప్రారంభించిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివశించే వారు ఇది మంచి అవకాశం అన్నారు. ఈ పథకం గురించి నగర ప్రజలంతా తెలుసుకోవాలన్నారు. మీ దగ్గర్లో ఉన్న సచివాలయం ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.





# జేఎన్టీయూలో ఘనంగా ఫ్రెషర్స్ డే

**జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియం లో స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ విభాగం అధ్వర్యంలో శనివారం ప్రెషర్స్ డే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ విభాగాధిపతి ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఎంబీఏ కోర్సుకు ఉన్న ప్రాధాన్యత, ఉద్యోగ అవకాశాలు, క్రమ శిక్షణ గురించి వివరిస్తూ, మేనేజ్ మెంట్ విద్యార్థులు టెక్నాలజిలో మార్పులను అందిపుచ్చుకొని అనేక అంశాలలో రాణించి సద్వినియాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉద్యోగం కోసం కాకుండా, ఉద్యోగాల ను సృష్టించే ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని తెలిపారు. ఎంబీఏ గొప్పతనాన్ని, సమయాన్ని ఎలా సద్వి నియోగం చేసుకోవాలని మేనేజ్ మెంట్ విద్యార్థులకు వివరించారు. ఎంబీఏ విద్యార్థులకు అనేక అవకాశాలున్నాయని వాటిని సద్వినియాగం చేసుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మేనేజ్ మెంట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ.. కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ నైపుణ్యాల ఆవశ్యకతను ఎలా ఉపయోగించుకోవాలో తెలిపారు. ఎంబీఏ విద్యార్థులకు గొప్ప నాయకత్వ లక్షణాలు ఉంటాయని తెలిపారు.మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎంబీఏ రెండు సంవత్సరాలు ఎలా క్రమబద్దీకరించుకోవాలో, ఎలా మెలగాలో సూచించారు. నేటి పోటీ ప్రపంచం లో పోటి తత్వాన్ని ఎదుర్కోగల శక్తి సామర్థ్యాలు, నైపుణ్యాలు కలిగి ఉండాలని, విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. సీనియర్ విద్యార్థులను చూసి వారి సలహాలు, సూచనలు పాటిస్తూ విభాగ పురోగతికి దోహద పడాలని తెలిపారు. అనంతరం ప్రెషర్స్ డేలో భాగంగా వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపకులపతి, మేనేజ్ మెంట్ విభాగాధిపతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ లక్షున్న, డాక్టర్ బసయ్య, డాక్టర్ జయరామి రెడ్డి, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ జాకీర్ హుసేన్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రవణ్ కుమార్, భోధన, భోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బోల్తా కొట్టిందిలే...
# నకిల్ షో !!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎలాంటి అనుమతులు రానప్పటికీ మూకీ ఆదేశాలు లభించాయని ఫ్యాషన్ షో స్టేజిని మరో చోటికి ఫిరాయించే ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. అయితే ఈ గందరగోళ వాతావరణంతో లక్షలాది రూపాయలు ఇచ్చిన స్పాన్సర్స్ అయోమయంలో పడడం తిరిగి ఆ డబ్బు ఇవ్వాలని కోరుతుండడంతో వసూల్ సొమ్ముతో ఆ నిర్వాహకుడు పరారీకి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది.




**తమకు ఆ అధికారం లేదు**
**ఇలాంటి షోలకు అనుమతి ఇవ్వము**

**- ఆర్డిఓ, ఐసిడిఎస్, పోలీస్,చైల్డ్ వెల్ఫేర్ అధికారులు..**

చిన్నారుల ఫ్యాషన్ షోకు ప్రభుత్వం తరపున తాము ఇలాంటి షోలకు అనుమతి ఇచ్చేందుకు అధికారం లేదని, నిర్వాహకుడు చెబుతున్న మూకీ ఆదేశాలు కూడా చట్ట విరుద్ధమని ఇలాంటివి నమ్మి ఎవరు మోసపోవద్దని అనంతపురం ఆర్ డి ఓ, ఐసిడిఎస్, చైల్డ్ వెల్ఫేర్, నాలుగో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ 'మేజర్ న్యూస్'కు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఒకవేళ అనధికారికంగా ఎక్కడైనా నిర్వహిస్తే తప్పకుండా తమ వైపు నుండి చర్యలు ఉంటాయని తెలియజేశారు.




## ఇలాంటి షోలకు మా ప్రభుత్వం వ్యతిరేకం

**శిశు సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ**

భారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు విరుద్ధంగా చిన్నారులకు చిట్టిపొట్టి ద్రస్సులు వేసి ఫ్యాషన్ షో పేరుతో నిర్వహించే షోలకు తమ కూటమి ప్రభుత్వం పూర్తి వ్యతిరేకమని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ 'మేజర్ న్యూస్'కు తెలిపారు. ఇలాంటి షోలు ఎక్కడ నిర్వహించిన అట్టి వారిపై అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టంగా తెలియజేశారు.

# అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

**తరచూ గ్రామా లను సందర్శించి పల్లెనిద్రలతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : జిల్లా ఎస్పీ వి రత్న**

**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ లో భాగంగా జిల్లా ఎస్పీరత్న నిర్వహించారు. సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు తరచూ పోలీసులు గ్రామాలను సందర్శిస్తూ పల్లెనిద్రలు చేపట్టడమే కాక గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ వి .రత్న సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ ను, లాకప్ గదులను, కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గతంలో పట్టు బడిన ఎర్రచందనం దుంగలు ను పరిశీలించారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తు న్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక నిఘా వేసి ఎలాంటి ఘటనలు జరుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి.



పల్లె నిద్రలు నిర్వహించడం, తరుచూ గ్రామాలను సందర్శించి తాజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేసి నియంత్రించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉల్లంఘన దారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన చేశారు. మట్కా, పేకాట కట్టడికి కృషి . గ్రామాల్లో నాటు సారా , అక్రమ మద్యం పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎస్పీ సిబ్బందికి సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామాల్లో ఉంటున్న తాజా పరిస్థితులపై దృష్టి పెట్టాలని, సమస్యలు సృష్టించే వారి పట్ల నిఘా పెంచాలన్నారు. వార్షిక తనిఖీ లలో కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి, సి.ఐ నాగేంద్ర ఎస్ఐలు వలి భాష, సిబ్బంది ఉన్నారు.

# ఎంపీడీవోపై దాడి చేసిన నిందితులను శిక్షించాలి

## – నల్లబ్యాడ్జిలు ధరించి అనంతపురము ఎంపీడీవో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు నిరసన




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో జవహర్‌బాబుపై దాడి చేసిన నిందితులను న్యాయపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అనంతపురము జిల్లా వ్యాప్తంగా అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లోనూ ఎంపీడీవోలు, అధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరస తెలిపారు. అనంతపురము రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో కూడా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శనివారం నల్లరిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో ఎంపీడీవో పై దాడిని నిరసిస్తూ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఎంపీడీవో దివాకర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిగా ఉన్న ఎంపీడీవో జవహర్‌బాబు దాడి హేయమైన చర్య అని, ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి తప్ప విధి నిర్వహణలో ఉన్న అధికారిపై దాడి చేయడం ప్రభుత్వ అధికారులను భయభ్రాంతులకు గురిచేయడమేనన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలిస్తూ... స్వయంగా ఆయనే ఆస్పత్రికి వెళ్లి ఎంపీడీవో జవహర్‌బాబును పరామర్శించడం మంచి పరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ వెంకటనాయుడు, జూనియర్ , సీనియర్ అసిస్టెంట్‌లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ శివ బాలయోగి ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా అభయాంజనేయ స్వామి సమేత నవగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం పంచామృతాభిషేకం పుష్పార్చన, శని మహాత్మునికి తైలాభిషేకం భక్తుల స్వహస్తాలతో చేయించారు. నవధాన్యాలతో ప్రత్యేక పూజలు గావించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# మంత్రి ఆనం, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లాను కలిసిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ డైరెక్టర్





శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణులకు దేవాదాయకు సంబంధించిన స్థలాలలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేసినట్లు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా ఎండోమెంట్ దేవాలయాలలో నాయీ బ్రాహ్మణులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శింగనమల గ్రామంలో నివాసమున్న నాయి బ్రాహ్మణులకు చెందిన 15 కుటుంబాలకు 2 సెంట్ల ప్రకారం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు పి. విజయకుమార్, కడియాల కొండన్న, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మాలల యుద్ధ గర్జన సభకు తరలిరండి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కర్నూలు నగరంలోని ఎస్టీబీసీ గ్రౌండ్‌లో వచ్చే ఏడాది ఫిబ్రవరి 23న నిర్వహించే రాయలసీమ మాలల యుద్ధ గర్జన సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాలలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని మాల మేధావులు, సంఘాల (జాక్) నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పెన్షనర్ భవన్‌లో జిల్లా మాల సంఘాలు, ఉద్యోగులు, మేధావుల సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాల జేఏసీ నాయకులు యాట ఓబులేష్, సీనియర్ నాయకులు మాధవస్వామి,మాల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఓబులేష్ , గౌరవ అధ్యక్షులు సుందరబాబు , ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు డిఆర్ కోట్ల గంగాధర్ , కుందా వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వ్యతిరేకంగా కర్నూల్ జిల్లా నందు రాయలసీమ మాలల యుద్ధ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి మాలలో చైతన్యం చేసి లక్షలాదిమందిగా సభకు తరలించాలని సమావేశంలో తీర్మానించినట్లు వారు తెలిపారు.

# సంక్షేమ పథకాలపై గ్రామాల్లో అవగాహన ఎక్కడ కల్పిస్తున్నారు.?

## – మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా రైతులకు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,సబ్సిడి పరికరాలపై గ్రామస్థాయిలో కనీస అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి సమాచారం కూడా మాకు ఇవ్వడం లేదని ఎంపీటీసీలు, సర్పంచులు మండల సర్వసభ్య సమావేశంలో నిలదీశారు. అనంతపురము రూరల్ మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ సమావేశ భవన్‌లో ఎంపీపీ వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జెడ్పిటిసి జె.చంద్రశేఖర్, ఎంపీడీవో దివాకర్, మండలస్థాయి వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలస్థాయి అధికారులు తమ శాఖల వారిగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై సమావేశంలో వివరించారు. అగ్రికల్చర్ ఏవో శశికళ, ఉద్యాన శాఖ అధికారి రామాంజినేయులు తమ శాఖల పరిధిలో రబీలో సాగు చేసిన ఏ ఏ పంటలకు బీమా ప్రీమియం చెల్లిస్తే ఇన్సూరెన్స్ మంజూరు గురించి వివరిస్తుండగా రాచానుపల్లి ఎంపీటీసీ కృష్ణారెడ్డి వెంటనే లేచి ఉద్యాన,వ్యవసాయ శాఖ పథకాలపై రాచానుపల్లి గ్రామ పంచాయితీలో ఎక్కడ రైతులకు దండోరా ద్వారా సమాచారం ఇచ్చి పదిమంది రైతులకు కూడా అవగాహన కల్పించలేదని. అధికారులు ఎప్పుడు వస్తారో...గ్రామస్థాయిలో రైతు, ఉద్యాన శాఖల సిబ్బంది ఎక్కడ ఉంటారో కూడా తెలియదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం మండల సర్వసభ్య సమావేశంలో మాత్రమే అధికారులు సంక్షేమ పథకాలపై గురించి చెబుతారు... మిగిలిన రోజుల్లో అధికారులు కనిపించరని ఫోన్ చేస్తే కనీసం స్పందించరని ఆయన మండిపడ్డారు. రాజీవ్‌కాలనీ సర్పంచ్ ఆశాబీ మాట్లాడుతూ మా పంచాయితీలో డ్వాక్రా సంఘాల యానిమేటర్లు మహిళలకు రుణాలు మంజూరు చేయలంటే... డబ్బులు అడుగుతున్నారని... సంఘంలోని బుక్ కీపర్లకు కనీసం పుస్తకాలు రాయడం గురించి యానిమేటర్లు అవగాహన కల్పించడం లేదని... ఎన్నోసార్లు మండల సర్వభ్య సమావేశం దృష్టికి సమస్య తీసుకువచ్చిన పరిష్కరించడం లేదన్నారు. అంగన్‌వాడీ, విద్యుత్, హౌసింగ్ తదితర సమస్యల పై సభ్యులు ఆయాశాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ వెంకటనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, మేజర్న్ న్యూస్ : స్థానిక పట్టణం లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వసతులను శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే ఉద్దేశం తో రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్న పథకం అమలు చేస్తోందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు వండిన వంటలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి పాఠశాల విద్యార్థి నిలను ఆయన అడిగి తెలుకున్నారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల విద్యాధికారి భాస్కర్ , పాఠశాల ఉపాధ్యాయులు, కన్వీనర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, హాస్పిటల్ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి , సుబ్బారెడ్డి, రవికుమార్, కౌన్సిలర్లు, బలరం ,నాయకులు పాల్గొన్నారు.

# బడుగుల పత్రిక 'సూర్య దినపత్రిక'

## – నూతన సంవత్సర సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఆర్‌డీఏ పీడీ

**శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం జిల్లా డీఆర్‌డీఏ కార్యాలయం నందు ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీ నసరయ్య మాట్లాడుతూ సూర్య దినపత్రిక బడుగుల పత్రిక అని కొనియాడారు. రాష్ట్రంలో పేద ప్రజలకు పక్షాన కథనాలు ప్రచురించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి ప్రజా సమస్యల వార్తా కథనాలు ప్రచురిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. సూర్య క్యాలెండర్‌ను తాను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని పీడీ నరసయ్య పేర్కొన్నారు. అలాగే క్యాలెండర్‌ను ముద్రించిన సూర్య దినపత్రిక యాజమాన్యం, అలాగే ఆర్ఎం లక్ష్మినారాయణలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని 32 మండలాల ఏపీఎంలు, కార్యాలయ అధికారులతో పాటు సత్యసాయిజిల్లా బ్యూరో ఫారుక్, పాత్రికేయులు గణేష్, మాధవ తదితరులు పాల్గొన్నారు.



# 'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీపీఆర్ఓ



**సత్యసాయి జిల్లాబ్యూరో, మేజర్‌న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా డీపీఆర్ఓ వేలాయుధం పుట్టపర్తిలోని వారి కార్యాలయం నందు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక యాజమాన్యం ప్రతి సంవత్సరం క్యాలెండర్‌ను ముద్రించి అందించడం హర్షనీయమని తెలిపారు. రానున్న రోజులలో పాఠకులకు, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మెలగాలని ఆకాంక్షించారు. సూర్య క్యాలెండర్‌ను తాను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం మొదటగా డీపీఆర్ఓను సత్యసాయి జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ ఫారుక్ దుశ్శాలువ కప్పి,పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారి ఫక్రుద్దీన్, పాత్రికేయులు మురళి, గణేష్, బాబు, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం

# ప్రభుత్వాస్పత్రి తనిఖీ

**-విజిలెన్స్ డీఎస్పీ నాగభూషణ**





**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని విజిలెన్స్ డీఎస్పీ నాగభూషణ శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ప్రతి వార్డును పరిశీలించి వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ మాదవిని అడిగి తెలుసుకున్నారు.ఈ సం దర్భంగా రికార్డులను పరిశీలించారు. మందుల గదిని పరిశీలించారు. ఐసీటీఎస్ కేంద్రాన్ని తనిఖీ చేసి హెచ్ఐవీ, ఎయిడ్స్కు సంబంధించిన వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. సాదారణ తనిఖీల్లో భాగంగా ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేశామన్నారు. ఆస్పత్రిలో అన్ని విభాగాలను పరిలించి నివేధికను సంబందిత ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. అందులో లోటుపాట్లు ఉంటే అటువంటి వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుం "దన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూప రింటెం డెంట్ మాధవి, వైద్యులు నజీర్,ఓవాసు ప్రకాశ్, సీఐ జమీర్ బాషా, కానిస్టేబుల్ చంద్ర పాల్గొన్నారు.

## సివిల్ సప్లై గోడౌన్

# తనిఖీ చేసిన ఆర్డీవో



**చెన్నెకొత్తపల్లి, మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోడౌను శనివారం ధర్మవరం రెవిన్యూ డివిజన్ అధికారి మహేష్ తనిఖీ చేశారు. అందులో నిలువ ఉన్న సరుకులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. సరఫరా లో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతపరచాలని అధికారులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ కుమార్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## గాలివీడు

# ఎంపీడీఓపై దాడి అమానుషం

**ధర్మవరం మేజర్ న్యూస్:** అన్నమయ్యజిల్లా గాలివీడు ఎంపీడీఓ జవహార్ బాబుపై వైసీపీ నేత సుదర్శన్రెడ్డి, ఆయన అనుచరులు దాడి చేసి తీవ్రం గా గాయపరచడం అమానుషమని టీడీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రేగాటిపపల్లి వరదరాజులు శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రాష్ట్రం లో వైసీపీ సైకో మూకలు మరోసారి రెచ్చిపోయారన్నారు. జగన్ సైకో మూకలు ఓ అదికారిపై దాడులు నిర్వహించడం చూస్తుంటే సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు.చాంబర్లో ఉన్న తన వద్దకు సుదర్శన్రెడ్డి వచ్చి ఎంపీపీ గది తాళాలు ఇవ్వాలని అడిగారు ఎంపీపీ లేకుండా ఆ తాళాలు ఇవ్వడం కుదరదని చెప్పడం తోదాడి చేస్తారా అని ప్రశ్నించారు. దాడిచేసిన సుదర్శన్రెడ్డి, ఆయన అనుచరులపై ఎస్సీఎస్టీ కేసు పెట్టిచట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు. మరోసారి ఇలాంటి పునరావృతం కాకుండాప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.



## పట్టణ సుందరీకరణకు

# ప్రజల భాగస్వామ్యం అవసరం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణ సుందరీకరణకు ప్రజల బాగస్వామ్యం చాలా అవసరమని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో శనివారం ఉదయం పారిశుద్య, పనులను పరిశీలించారు. రోడ్లపై ఎక్కడ చెత్త కనిపించకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సిబ్బందికి ఆదేశించారు. ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటి వద్దకు వచ్చే ట్రాక్టర్లో వేయాలన్నారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్సన్. కేశవ తదితరులు పాల్గొన్నారు.

## గోమాతకు సీమంతం



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** దేవతలను పూజించినట్లే గోమా తను కూడా పూజిస్తుం టారు. ముఖ్యంగా గృహప్రవేశాలలో పూజా కార్యక్రమాల అనంతరం మొదటగా గోమాతను నూతన ఇంటిలోకి ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గోమాతకు ఉన్న ప్రాధాన్యత అలాంటిది.శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో చెరుకూరి వెంగమనాయుడు దంపతులు ( పోస్ట్ నాయుడు )తన ఇంటిలో పెంపకమైన గోమాతకు సీమంతం నిర్వహించడం విశేషం.తమ కుటుంబంలో ఒకటిగా గోవును భావిస్తూ తొలిచూరి ఆవు ఏడు నెలలు గర్భంతో ఉన్నటువంటి గోమాతను తమ ఇంటి ఆడబిడ్డగా భావించి ఘనంగా సీమంతం నిర్వహించాడు. బంధువులు స్నేహితులు సమక్షంలో వేద పండితులు మంజునాథశర్మచే పూజాధి కార్యక్రమాలు నిర్వహించి మంత్రోచ్ఛరణల మధ్య సీమంతాన్ని నిర్వహించారు. గర్భం దాల్చిన మహిళలకు నిర్వహించిన విధంగానే గోమాతకు కూడా పసుపు కుంకుమ,పుష్పాలతో నూతన దుస్తులను గోమాత పై ఉంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విచ్చేసిన వారికి భోజన అన్నదానాన్ని నిర్వహించారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** కలియుగ దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి కవితమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక శక్తికి తమ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి వెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలని కోరుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని తమ కూటమి ప్రభుత్వం అన్ని విధాల ప్రజాభివృద్ధి కోసం పాటుపడుతుందని ప్రతి ఒక్కరికి ఆ కలియుగ వెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు తాము దర్శించుకోవడం ఎంతో సంతోషదాయకంగా ఉందని తెలిపారు. ఆమె వెంట వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాధవ నాయుడు, త్రివేంద్రం, ఈశ్వర ప్రసాద్, శ్రీనివాసులు, మద్దిలేటి, నరేష్ తదితరులు ఉన్నారు.

## బుచ్చమ్మ దేవత ఆలయం నిర్మాణానికి భూమి పూజ



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని గంటాపురం బత్తలపల్లి మధ్యలో నూతనంగా నిర్మించిన బైపాస్ లో శ్రీ బుచ్చమ్మ దేవత దేవాలయ నిర్మాణంకు భూమి పూజ నిర్వహించారు. శనివారం పురోహి తుడు మంజునాథ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆలయ నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించారు.

## ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోండి..

**-ఎంపీడీవో చంద్రమౌళి**



**రామగిరి, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగిరి మండలంలోనిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కంప్యూటర్ రేజేషన్ లో భాగంగా రామగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క మెంబరు మీ ఊరు సచివాలయాలు దగ్గరకు వెళ్లి ఈకేవైసీ చేపించుకోవాల్సిందిగా రామగిరి మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేవైసీ చేపించుకొని ఎడల గవర్నమెంట్ కు సంబంధించిన ఇన్పుట్ సబ్సిడీ కానీ ఇన్సూరెన్స్ కానీ వడ్డీలు కోల్పోవును కనుక అందరూ తప్పకుండాఈ కేవైసి చేపించుకోవాల్సిందిగా కోరారు

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహించాలి



**ధర్మవరం, మేజర్ న్యూస్:** వడ్డే ఓబన్న218వ జయం తి వేడుకలను ప్రభుత్వ లాంచనాలతో నిర్వహిం చాలని వడ్డేసంఘం నాయ కుడు పల్లపురవీంద్ర తెలి పారు. ఈ సంద ర్భంగా శనివారం ఏర్పా టుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జనవరి 11న ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించాలని కూటమి ప్రభుత్వాన్నికోరారు. తొలితరం స్వతం త్రసమరయోదుడు వడ్డే ఓబన్న అనాడు ప్రాణాలు తెగించి దేశం కోసం పాటుపడ్డారన్నారు. బ్రిటీష్ నిరంకుళతత్వాన్ని ఎదిరించినవ్యక్తి వడ్డేఓబన్న అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు అంజి, శంకర, దివాకర్, అనిల్, శివరాం, రమేశ్, నరేంద్ర పాల్గొన్నారు.

## ఏకల్ అభియాన్ ద్వారా సిలబస్ పుస్తకాలు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** దక్షణాంధ్రప్రదేశ్ సంభాంగ్ శ్రీ సత్యసాయి అంచల్ గోరంట్ల సంచ్ సింగిరెడ్డిపల్లి గ్రామంలో పెడబల్లి, పుట పర్తి, గోరంట్ల ఉపసంచ్ల వారీగా ఏకల్ అభియాన్ మాతాజీలకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మన సంస్కృతి సాంప్రదాయం దేశభక్తి పైన వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. దాదాపు ముప్పై మంది మాతాజీలు ఇందులో పాల్గొన్నారు. కోలాటం ఆటల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగానే సంచ్ సమితి ఆధ్వర్యంలో ఏకల్ అభియాన్ మాతాజీలకు ఆచార్య మార్గదర్శి సిలబస్ పుస్తకాలు ఆచార్య డైరీ మరియు నెలవారీ పిల్లల హాజరు పట్టికను సమితి అధ్యక్షులు నరెద్దుల రాజారెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంచల్ అభియాన్ ప్రసాద్, మూల్యాంకన్ రామాంజినేయులు, అంచల్ ప్రశిక్షణా ప్రముఖ్ వెంకటనారాయణ, సంచ్ సంస్కార్ ప్రముఖ్ రామ్మోహన్ రెడ్డి, సంచ్ అధ్యక్షులు నరెద్దుల రాజారెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రఘువీరారెడ్డి..



రొళ్ల మేజర్ న్యూస్: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అంతిమ యాత్రలో పాల్గొనేందుకు మాజీ మంత్రి నీలకంఠా పురం రఘువీరారెడ్డి మడకశిర నుండి బయలుదేరి శనివారం ఢిల్లీ చేరుకుని మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఎస్ఐని కలిసిన జనసేన బిజెపి నాయకులు..



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన వీరాంజనేయులు ను రొళ్ల మండల జనసేన బిజెపి నాయకులు శనివారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి ఎస్ఐ వీరాంజనేయులు కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త రంగస్వామి,బిజెపి కన్వీనర్ బద్రీనాథ్, నాయకులు పట్టాభిరామ్,గోపి,ఉదయ్ కుమార్, బాబురెడ్డి, హరీష్, పాల్గొన్నారు.

## ఆలూరు ను సన్మానించిన జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంనకు చెందిన వారికి వైఎస్సార్ సీపీ పార్టీలో కీలక పదవులు లభించాయి. వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా యం. శ్రీనివాసులు నాయక్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బోగాతి విజయ ప్రతాప్ రెడ్డి లను వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ అనంతపురం జిల్లా వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డిని ఆయన స్వగృహంలో కలసి శాలువాతో సన్మానించారు. నూతన కమిటీలో తమకు అవకాశాన్ని కల్పించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### - డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలి - సీఐ శివ రాముడు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వాహన చోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలకు సహకరించాలని, పట్టణ సీఐ శివ రాముడు తెలిపారు. అతివేగం, సామర్థ్యానికి మించి ప్రయాణికులతో ప్రయాణం ప్రమాద కరమని వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, మద్యం సేవించి నడపడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రాణాంతకం అన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ వాహనాల డ్రైవర్లు లైసెన్సులు, వాహనాల రికార్డులు కలిగి ఉండా లని, సకాలంలో వాటిని నవీకరించు కోవాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్యాసింజర్లను తరలించిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో డ్రైవర్లు తప్పక యూనిఫామ్ ధరించాలన్నారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు వాహనాల డ్రైవర్లు యజమానులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూదరుల అరెస్ట్

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామనపల్లి గ్రామ పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్న 8 మందిలో నలుగురు జూదరులను గురువారం ఎస్సై వీరేశ్ తన సిబ్బందితో వెళ్లి ప ట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో నలుగురు తప్పించుకుని పారిపోగా, మిగతా నలుగురు జూదరులను పట్టుకొని వీరి వద్ద నుంచి రూ.5900 నగదును,52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని మొత్తం 8 మందిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. గ్రామాలలో పేకాట జూదం,మట్కా,కర్ణాటక మద్యం విక్రయాలు తదితర వాటిపై పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అట్టి వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై వీరేష్ తెలిపారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



పరిగి మేజర్ న్యూస్:పరిగి మం డలం గొరవనహళ్లి గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదును ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ముమ్మరంగా నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి కాపు సెట్ల సంజీవరాయప్ప మాట్లాడు తూ టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి పార్టీ రూ.5లక్షల ప్రమాదబీమాతోపాటు ఆ కుటుంబానికి విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. కనుక ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందాలని సూచించారు. అనంతరం పలువురి చేత సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో దేవరాజు పూలసంజీవ జనసేన బాలు మాజీ సర్పంచ్ అశ్వత్థప్ప మల్లి హనుమక్క శ్రీరంగరాజుపల్లి నాగరాజు కపుసెట్లఅశోక్ పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించండి.. మొక్కలు నాటండి



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో 2025 నూతన సంవత్సరానికి స్వాగతం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ నాయక్, సత్యసాయి జిల్లా కార్యదర్శి జయనాయక్ పాల్గొని ప్రిన్సిపాల్, కు ఉపాధ్యాయ బృందానికి మొక్కలు పంపిణీ చేశారు. గ్రీటింగ్ లు వద్దు మొక్కలు ముద్దు అనే నినాదంతో, మొక్కల నాటే ఆవశ్యకతను గురించి వివరించారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రతి మనిషి జీవితకాలంలో కనీసం వంద మొక్కలు నాటాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువు కావాలంటే చెట్లను నాటి వాటిని పరిరక్షించుకోవాలని వివరించారు. మూఢవిశ్వాసాలను నమ్మకూడదని. జన విజ్ఞాన వేదిక వాళ్ళు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలకు నాయకులు దూరం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇక లేరన్న విషయం తెలుపడానికి చింతిస్తూ అందుకు చిహ్నంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు జరుపలేక పోవడం బాధాకరమని డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా, అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఎంత కిఫాయతుల్లా పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ నాయకత్వంలోనే భారత దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చాయని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీకు ఆయన చివరి గడియ వరకు సేవలందించారని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రపంచ దేశాలతో అవినాభావ సంబంధాలు ఏర్పరచుకొని భారతదేశాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం కూడా మన్మోహన్ సింగ్ మృతికి చిహ్నంగా సంతాప దినాలు ప్రకటించడంతో సభలు సమావేశాలు తదితర కార్యక్రమాలు జరుపకూడదనే సందేశంతో డిసెంబర్ 28వ తేదీన జరగవలసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరపలేక పోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెలుపడానికి బాధాకరంగా వుందని అన్నారు. మరోసారి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపుతూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో నిరసన

బుక్కపట్నం మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు పై జరిగిన దాడికి మద్దతుగా బుక్కప ట్నం మండలం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసనగా తెలియజేశారు. ఉద్యోగులపై దౌర్జన్యా నికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించా లని ఆప్టా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నంబూ రి వెంకటనాయుడు, వైయస్సార్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ ఖాదర్ వలిని వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వీస్ రిజిస్టర్ అప్డేషన్, టీడీఎస్ చేయుట గురించి, 2025లో ఆప్షనల్ హాలిడేస్ పై నూతన నిర్ణయం తీసుకోవాలన్నారు. టీచర్స్ ఇన్ఫర్మేషన్ ను సీఎస్ఈ వెబ్సైట్ లో అప్డేషన్ కోసం తగు సమయం ఇవ్వాలని, ఉపాధ్యాయుల పని సర్దుబాటు సమస్యల గురించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. వీటితో ఉపా ధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజనీకాంత్ రెడ్డి, రాజశేఖర్, హరిప్రసాద్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు రెయిన్‌బో స్కూల్ ప్రిన్సిపాల్ అన్నదానం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బండపై వెలసిన శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్ని ధానంలో శనివారం రెయిన్బో స్కూల్ ప్రిన్సిపాల్ జయ సింహారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. ముందుగా ఆలయం లో శని త్రయోదశి సందర్భంగా అయ్యప్పస్వామి మూలవిరాట్ విగ్రహానికి అభిషేకాలు చేసి ప్రత్యేక అలంక రణలో ధూపదీప నైవేద్యాలు,కర్పూర హారతి నీరాజనాలు సమర్పించారు. శనివారం 42వరోజు శ్రీ ధర్మశాస్త్ర అయ్య ప్పస్వామివారి సన్ని ధానంలో ప్రిన్సిపాల్ జయసింహారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి 186 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశార న్నారు.

## దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధి లోని మద్దన్నగారి పల్లి క్రాస్ నందు నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మా ణానికి చిన్న గాని నరసిం హ యాదవ్ రూ. 60 వేలు ఆర్థిక సహాయం అందించి తన దాతృ త్వాన్ని చాటుకున్నారని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. విరాళం అందజేసిన ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

# 'సూర్య ఘర్' ఉచిత సోలార్ ప్యానల్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా పథకం వర్తింపు - అనంతపురము రూరల్ ఏఈ సోమశేఖర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సోలార్ సూర్య ఘర్ ఉచిత సోలార్ ప్యానల్ పథకాన్ని అనంతపురము రూరల్ మండలంలోని అన్ని గ్రామాల ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ సోమ శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్క ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారుడు 2 కే డబ్ల్యూపి. సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానెల్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో పూర్తి ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీల ఇళ్లకు ప్రస్తుతం ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి అదనము అన్నారు. లబ్ధిదారుల ఇంటి అవసరాలకు వాడుకుని మిగిలిన సోలార్ విద్యుత్ను డిపార్ట్మెంట్ అధికారులే కొనుగోలు చేసి ఆ రోజు ఉన్న యూనిట్ ధరను ఆధారంగా డబ్బును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఏఈ తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఆదాతో పాటు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు నని ఆయన తెలిపారు. ఈ పథకం కోసం ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులు మీ ఇంటి విద్యుత్ సర్వీసు వివరాలను పీఎంసూర్యఘర్. జీవోవి.ఇన్ వెబ్సైట్లో నమోదు చేసుకోవా లన్నారు. సోలార్ యూనిట్ ప్యానెల్ మొత్తా న్ని ప్రభుత్వమే పూర్తి సబ్సిడీతో లబ్ధిదారుల ఇళ్లకు అమర్చడం జరు గుతుందని, ఎస్సీ,ఎస్టీ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్విని యో గం చేసుకోవాలని ఏఈ సోమశేఖర్ తెలిపారు.మరిన్ని వివరాల కోసం వెబ్సైట్ లేదా విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని ఆయన తెలిపారు.

# వైసీపీ నాయకుల డ్రామాలను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు

### – విద్యుత్ చార్జీలు పెంపునకు గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసిన పాపాలే కారణం..
### – విద్యుత్ కార్యాలయాల వద్ద కాదు... జగన్‌రెడ్డి ఇంటి వద్ద ధర్నాలు చేయాలి..
### – తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, అనంతపురము అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్..



**అనంతపురము మేజర్ న్యూస్ :** ధర్నాలు చేసినా... నిరసనలు తెలిపినా... రాష్ట్రంలో వైసీపీ నాయకుల డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, విద్యుత్ చార్జీలకు పెంపుకు జగన్ రెడ్డి గత 5 సంవతరాల్లో చేసిన పాపాలే కారణమని, వైసీపీ నేతలు మొట్ట మొదట జగన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మైదుకూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జే ఎల్. మురళీధర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా హితవు పలికారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిని జగన్ జీర్ణించుకో లేకపోతున్నారని, వైసీపీ హయంలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ ధర్నాలు చేయడమేంటని ప్రజలే ప్రశ్నిస్తున్నారి పేర్కొన్నారు. నాడు సీఎంగా ఉంటూ నాడు పరదాల మాటున నక్కి జగన్ అధికారం పోతేనే ఇప్పుడు ధర్నాలు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఐదేళ్ల అరాచక పాలనతో విద్యుత్ రంగాన్ని జగన్ సర్వనాశనం చేశారని, ఆరు నెలలు జరగకుండానే ధర్నాలంటూ నాటకాలు మొదలుపెట్టారని మురళీధర్ మండిపడ్డారు. విద్యుత్ వెలుగులకు చంద్రబాబు కారణం జగన్ లంచాల వల్ల కరెంటు చార్జీలు పెంపు రూపంలో ప్రజలపై భారం పడిందన్నారు. జగన్ అవినీతి ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ బారాలు గత ఐదేళ్లలో పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది జగన్ రెడ్డి కాదా? విద్యుత్ చార్జీలు పెంచిన జగన్ ఇంటి ముందు వైసిపి నేతలు ధర్నా చేయాలని సూచించారు. విద్యుత్ రంగంపై జగన్ దాదాపు లక్ష 30 వేల కోట్లు భారం వేశారని, సోలార్, విండ్ ఎనర్జీ పిపిఏలను రద్దు చేసి ఏపీకి పదివేల మెగావాట్ల విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశాడని ధ్వజమెత్తారు. విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జగన్ పోరాటం చేయడం తుగ్లక్ మించిన చర్య అన్నారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను వైసిపి ఓర్వ లేక పోతుందని, విద్యుత్ చార్జీల పెంపుతో చంద్రబాబుకు సంబంధం లేదన్నారు. స్వార్థంతోనే విద్యుత్ రంగాన్ని వైసిపి నాశనం చేసిందని, అస్తవ్యస్త పాలనతో ప్రజలపై భారం మోపారని విమర్శించారు. వైసిపి వాళ్లే మోసాలు చేసి ర్యాలీలు చేస్తున్నారని, ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత జగన్ కు లేదన్నారు. జగన్ చేసిన పాపాలు కడిగేస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్రం శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా వైసిపి శ్రేణులు పద్ధతి మార్చుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజలు మద్దతు చూసి ఓరలేక జగన్ కొత్త డ్రామాలకు తెరలేపాడన్నారు. విద్యుత్ చార్జీల భారం జగన్ అవినీతి, అత్యాశల వల్లే – జగన్ పాలనలో విద్యుత్ రంగానికి రూ. 1, 29,53 కోట్ల నష్టం వాటిల్లిందని, ఐదేళ్లలో పది సార్లు చార్జీలు పెంచి రూ. 32,166 కోట్లు దండుకున్నారని, ఆయన చేసిన పాపాలే వల్లే విద్యుత్ చార్జీలు పెంపుకు కారణమని మురళీధర్ విమర్శించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## పిఏసిఎస్ ఈకేవైసీ వేగవంతం చేయండి..

### – అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న



శింగనమల,మేజర్ న్యూస్ :కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియలో భాగంగా పిఏసిఎస్ లు ఆన్ లైన్ నమోదు చేసిన రైతుల వివరాలు ఈ కేవైసీ నమోదు వేగవంతం చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న పేర్కొన్నారు.శనివారం శింగనమల మండల పరిధిలోని సోదనపల్లి, నిదనవాడ సచివాలయాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటలైజేషన్ లో భాగంగా పిఏసిఎస్ లు రైతులకు సేవలు అందిస్తున్నాయని వాటిలో భాగంగా రికార్డులు కంప్యూటర్ వికరణ చేస్తున్నందున అందుకు సంబంధించిన ఈ కేవైసీని సచివాలయ సిబ్బంది వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కేవైసీ ప్రక్రియలో అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రాజెక్టు కాబట్టి ప్రతి ఒక్కరు కంప్యూటర్ వేసిన ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించి ఈ కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిర్మల కుమారి,ఈఓఆర్డీ వెంకట లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శులు నాగార్జున, మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ పరిధిలోని బెంగళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం అయ్యప్ప మాల ధారణ స్వాములకు ముదిరెడ్డిపల్లి 35వ వార్డ్ కౌన్సిలర్ మద్దన జయరాములు పద్మావతి దంపతులు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతలకి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన సన్మానం నిర్వహించి శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దన్న జయరాములు వారి కుటుంబ సభ్యులు, హేమన్, చాణిక్య, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## 'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశీల్దార్



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివా రం తహసీల్దార్ బాబురా వు నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తహసి ల్దార్ బాబు రావు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రతిరోజు వాస్తవా లను ప్రచురిస్తూ.. ప్రజా మన్ననలు పొందుతోందని తెలియజేశారు. ప్రజా సమస్యల ను నిత్యం ప్రచురించడంతోపాటు ప్రజా అభివృద్ధికి సూర్య దినపత్రిక కృషి చేస్తున్నట్లు వివరించారు. పాఠకులకు పత్రికతో పాటు క్యాలెండర్ను ముద్రించి అందించడం ఎంతో అభినందనీ యమని కొనియాడారు. అలాగే పత్రికా యాజమాన్యానికి అభినంద నలు తెలియజేస్తున్న ట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్య దినపత్రిక పాత్రికేయుడు బాలరాజు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శనివారం శ్రీ సత్య జిల్లా ఎస్పీ రత్న తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఇక్కడి పరిస్థితులను డిఎస్పి శివ నారాయణస్వామి, సిఐ నాగేంద్ర, ఎస్ఐ వలి భాష, సిబ్బందిని, సచివాలయ మహిళా పోలీసుల ద్వారా ఇక్కడ పరిస్థితులు తెలుసుకున్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించి బాల్య వివాహాలు జరగకుండా చూడాలని తెలిపారు.

## సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి..
## విద్యుత్ బిల్లు తగ్గించుకోండి...

### – జిల్లా విద్యుత్ శాఖ అధికారి శివరాములు



రామగిరి మేజర్ న్యూస్: సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లు తగ్గించుకోండి అని జిల్లా విద్యుత్ శాఖ అధికారి శివరాములు తెలిపారు. శనివారం రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో సోలార్ రూఫ్ టాప్ నిర్మాణం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈ పథకం వల్ల గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది అని వారు తెలిపారు. అలాగే ఇంటి పైకప్పు పై కనీసం 10 చదరపు కిలోమీటర్లు స్థలంలో వన్ కిలో వాట్సప్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. శనివారం పేరూరు లైన్మెన్ గోపాలకృష్ణ తమ గృహంలో సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. శనివారం ఆ సోలార్ రూఫ్ టాప్ ను జిల్లా విద్యుత్ అధికారి శివరాములు, ఏడి లక్ష్మీనారాయణ, మండల విద్యుత్ అధికారి వెంకటేశులు, రామగిరి లైన్మెన్ పరమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పరంధామ యాదవ్ తదితర టిడిపి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగివేమన సమాధిని దర్శించుకున్న ఎస్పీ

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలంలోని కటారు పల్లి నందు గల ప్రజా కవి యోగివేమన సమాధిని శనివారం జిల్లా ఎస్పీ రత్న కుమారి దర్శించు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్నకుమారి కి ఆలయ పీఠాధిప తులు పోలీసు అధికారులు, మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమెకు తీర్థ ప్రసాదాలను అందజేసి దుశ్శాల వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర హోం మంత్రి అమిషా రాజీనామా చేయాలి

**-సిపిఐ, సిపిఎం డిమాండ్**




**ధర్మవరం మేజర్ న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ధర్మవరం పట్టణంలో సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు సిపిఎం పట్టణ కార్యదర్శి జంగాలపల్లి మాట్లాడుతూ... అంబేద్కర్ స్ఫూర్తి బాటలో నడిచే కోట్లది మందిని అమిత్ షా అవమానించారని, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, పేదలకు అంబేద్కర్ ఆయన జీవన విధానం ఆదర్శం అలాంటి నేతను అవమానించిన అమిత్ షా ను మంత్రివర్గం నుంచి తొలగించాలని ప్రధానిని ఆయన డిమాండు చేశారు. బాబాసాహెబ్ సిద్ధాంతాలకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. 'బాబాసాహెబ్ రాజ్యాంగ నిర్మాత. దేశానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నేత, దేశంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా అనేక అంశాలను బిజెపి పరేపిస్తుదని దానికి మణిపూర్ సంఘటన ఉదాహరణమని మణిపూర్‌లో గత ఏడాదికి పైగా జరుగుతున్న తీవ్ర హింసాత్మక పరిస్థితులను వాటిని అదుపు చేయడంలో కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం తీవ్రంగా విఫలం అయిందని ఆరోపించారు. పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ "పదేపదే అంబేద్కర్ అని ఎందుకంటారు? అంబేద్కర్కు బదులు ఏ హిందూ దేవుడినైనా తలచుకుంటే స్వర్గానికి వెళ్తారు" అని వ్యాఖ్యానించడం దుర్మార్గం అని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను కించపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా%శీ%. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలనే దురుద్దేశ్యంతో మోడీ, అమిత్ షా నేతృత్వంలో మతవాదాన్ని నెత్తికెత్తుకుని బిజెపి పాలకులు వ్యవహరిస్తున్నారు. జమిలీ ఎన్నికల పేరుతో ఫెడరల్ స్ఫూర్తికి తూట్లుపొడుస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాల హక్కులను హరించి కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని తీసుకువచ్చేందుకు మోడీ సర్కార్ ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను కించపరచిన అమితా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్హెచ్ భాష, సిపిఐ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నారాయణ సిఐటియు నాయకులు ఆదినారాయణ, రైతు సంఘం కార్యదర్శి మారుతీ ప్రసాద్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సకల రాజా, రామగిరి మండల సిపిఐ కార్యదర్శి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి

**- సిపిఎం కార్యదర్శి కోరి నాగరాజు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలనీ సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోరి నాగరాజు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నుకోబడిన ఒక కేంద్రమంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా దేశ వ్యాప్తంగా అంబేద్కర్ను, భారత రాజ్యాంగాన్ని అభిమానించే రాజకీయ పార్టీలను ప్రజలను ఎగతాళి చేస్తూ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను సిపిఎం పార్టీతో సహా దేశం యావత్తు తీవ్రంగా ఖండిస్తున్నదని, అయినా అమిత్ షా, మోడీ మాత్రం ఏమి పట్టినట్లుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాకల పట్ల ఏమాత్రం పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని, పైగా ప్రధాని మోడీ అమిత్ షా వ్యాఖ్యలను సమర్థిస్తూ మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడం, పరీక్షంగా రాజ్యాంగాన్ని తిరస్కరించడమే అవుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం ఓవైపు రాజ్యాంగం గురించి నిత్యం జపం చేస్తూ మరోవైపు అదే రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే వామపక్ష పార్టీలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 30న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అభ్యుదయ, వామపక్ష అభిమానులు, సామాజిక సంఘాల నాయకులు మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని భారత రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ రాజకీయాలకతీతంగా పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని భారత రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకడి శర్మ దాదా పీర్, ఫక్రుద్దీన్, రంగా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా ఎస్పీ రత్న**



**తనకల్లు, మేజర్ న్యూస్:** నేరాల నియంత్రణ తో పాటు మండలం లో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ లో భాగంగా శనివారం సందర్శించారు. ఈ వార్షికంలో జరిగిన కేసులు ఎన్ని పెండింగ్లో ఉన్నాయో ఆరాతీసి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్లో పరిసరాలన్ని పరీక్షించి పలు నేరాల్లో పట్టుబడిన వాహనాలను వేలం పాట నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలపై వేధింపులు, బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ఇలాంటి చర్యలు జరగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా సూచికలు ఏర్పాటు చేయాలని మలుపుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు.వాహనదారులు తప్పనిసరిగా రికార్డులతో పాటు లైసెన్సులు కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇస్తే వారి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యా త్మక గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి డి.ఎస్.పి శివ నారాయణ స్వామి, కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ,తనకల్లు ఎస్సై గోపి, నల్లచెరువు ఎస్ఐ మక్బుల్ భాష, యేసయ్య, నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, పోలీసులు ఓబులేసు ధనుంజయ, నారాయణస్వామి, వెంకటేష్, కిరణ్ కుమార్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోపై దాడి దుర్మార్గం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా గాలి వీడు ఎంపీడీఓ దళిత కూలంనకు చెందిన జవహర్ బాబుపైన వైఎస్ఆర్సీపీ పార్టీ నేత సుదర్శన్ రెడ్డి అతని అనుచరులు కూలం పేరుతో దూషించి దాడి చేసి గాయపరిచిన సంఘటన దుర్మార్గమని మండల జనసేన పార్టీ యువ నాయకులు రంగేపల్లి నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులతో పనిచేయించుకోవడం నాయకులకు ప్రజలకు హక్కు అని అయితే ఒక వేళ అధికారి పని చేయకపోతే పై అధికారికి పిర్యాదు చేయాలి, అంతే కానీ ఇలా కులం పేరుతో దుషించి అతని పైన దాడి చెయ్యడం తప్పు అని, వైసిపిని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినప్పటికీ వైసిపి పార్టీలోని కొందరు నాయకులు ఇలా అధి కారుల మీద దాడి చేయడం దారుణం అలాంటి వారిపైన ప్రభుత్వం కఠిన చట్టాలను అమలుచేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## 30న విజయవాడలో ఐక్య విద్యార్థి సంఘాల నిరసన దీక్షను జయప్రదం చేయండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలు రూ. 3580 కోట్లు విడుదల చేయాలని, పిజి విద్యార్థులకు శాతంగా మారిన జీవో నెం. 77 రద్దు చేయాలని ఈనెల 30న విజయవాడలో జరిగే నిరసన దీక్షకు జిల్లాలోని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జిల్లా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులైన ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనుమల నరేష్, వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ఎ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కష్టాలు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆంజనేయులు ,వంశీ, మంజునాథ్, ఎన్ఎస్యుఐ నాయకులు చైతన్య, గిరి, వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు కైలాష్, శారీక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**బుక్కపట్నం మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల పాఠశాల నందు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం చైల్డ్ హెల్ప్ లైన్ అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. మహిళ పోలీస్ స్టేషన్ సిఐ గోపీనాథ్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, ర్యాగింగ్ సైబర్ క్రైమ్ మత్తుపదార్థాలు డ్రగ్స్, చైల్డ్ హెల్ప్ లైన్, ఉమెన్ హెల్ప్ లైన్ అంశాలపై విద్యార్థులకు పూర్తిగా అవగాహన కల్పించారు. బుక్కపట్నం ఎస్ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇటీవల కాలంలో మహిళలు పిల్లలు టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని తెలిపారు ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు ఇతర యంత్రాంగానికి సంబంధించిన సేవలు పొందాలని తెలియజేశారు .విద్యార్థులు బాగా చదువుకొని ,భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. ఉమెన్ హెల్ప్ లైన్ ద్వారా మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అజత్యాలు అరికట్టాలని ఉద్దేశంతోనే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ రమాదేవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## రైతులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్:** నల్లమాడ మండలం లోని సహకార సంఘాలలో రుణాలు తీసుకున్న ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకో వాలని అఫీషియల్ పర్సనించార్జ్ అమ ర్నాథ్, నల్లమాడ సహకార సంఘం సీఈవో కేశవులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ డిస్టిక్ కో ఆపరేటివ్ అధికారుల ఆదేశాల మేరకు సహకార సంఘాల బలోపేతం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందుకోసం ఏ గ్రామ సచివాలయం పరిధి లోని రైతులు ఆ సచివాలయం లోనే కేవైసీ చేయించుకోవచ్చునన్నారు. కేవైసీ పాటు సహకార సంఘంలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలా కేవైసీ చేయించుకుని రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఇతర సంక్షేమ పథకాలు, రాయితీలు, ఇన్పుట్ సబ్సిడీ సబ్సిడీ, ఇన్సూరెన్స్, వడ్డీలు తదితరాలన్నీ కోల్పోతారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో ఈకేవైసీ చేయించుకోవచ్చు అని తెలిపారు.

# ఘనంగా ఏఐడీఎస్ఓ ఆవిర్భావ దినోత్సవం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఏఐడీఎస్ఓ 71వ వ్యవస్థాపక దినం సందర్భంగా జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఏఐడీఎస్ఓ 71వ వ్యవస్థాపక దినం సందర్భంగా ఏఐడీఎస్ఓ (అల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజషన్)లి ఆధ్వర్యంలో అనంత పురం జిల్లా కార్యాలయంలో నాయకులు అమరవీరులకు నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి ఇ. మహేష్ జెండా ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యా వ్యాపారికరణకు వ్యతిరేకంగా 1954 డిసెంబర్ 28 న కొంతమంది స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు,యువకులు శాస్త్రీయ, లౌకిక, ప్రజాతంత్ర విద్య స్థాపనకై ఏఐడీఎస్ఓ ను నిర్మించడం జరిగింది. ఆనాటి నుండి నిరంతరాయంగా విద్యార్థులలో ఉండి విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం ఎక్కడా కూడా రాజీ పడకుండా పనిచేస్తున్నది. అలాగే నూతన జాతీయ విద్యా విధానం (NEP-2020) అమలు ద్వారా విద్య యొక్క సారం పోతున్నది అని, విద్యార్థుల లోన నీతి నైతిక విలువలు దిగజారిపోతున్నాయి.మానవ సమాజం తలదించుకునే విధంగా అత్యంత క్రూరంగా సమాజంలో ఆత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని వీటన్నిటికీ కూడా ఈ




రోజు వస్తున్న అశ్లీల సినిమాలు, ఫోర్నోగ్రఫీ వెబ్సైట్లు, మద్యం, డ్రగ్స్ కారణమని అన్నారు. మద్యం, మాదక ద్రవ్యాలు, ఫోర్నోగ్రఫీ వెబ్సైట్లు నిషేధించాల్సిన ప్రభుత్వాలే పెంచి పోషిస్తున్నాయని అన్నారు. వీటిని నిషేధించే వరకు బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని అని అన్నారు.కావున గొప్ప వ్యక్తుల ఆదర్శాలు భగత్ సింగ్, నేతాజీ, అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా విద్యార్థులు, యువకులు, ప్రజలు అందరూ ముందుకు వచ్చి ఐక్యంగా విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ నాయకులు ఎం.మహేష్ బాబు,చరణ్ ,యస్.చరణ్ తేజ్, చంద్రిమ,భవ్య, కార్యకర్త రుద్రేశ్ పాల్గొన్నారు.

### ఐఎన్టిఎస్ఓ మొదటి రౌండ్ ఫలితాల్లో

# శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నవంబర్ నెల 11, 13వ తేదీలలో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ మొదటి రౌండ్ పరీక్షలలో అనంతపురం జోనుకు చెందిన శ్రీ చైతన్య పాఠశాలల విద్యార్థులు అత్యధికంగా రెండవ రౌండ్ కు అర్హత సాధించి రాష్ట్రంలోనే ఉమ్మడి అనంతపురం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పటిష్టమైన పాఠ్యప్రణాళిక అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం వలన, ఈరోజు విద్యార్థులు ఉమ్మడి అనంతపురం జిల్లాను రాష్ట్రంలోనే అగ్ర గ్రా మీగా నిలిపారని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల నుండి 7455 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవగా, 6345 మంది విద్యార్థులు అనగా 85 శాతం మంది విద్యార్థులు రెండవ లెవల్ కు అర్హత సాధించారని తెలియజేశారు. మ్యాథ్స్ ఒలంపియాడులో 1768 మంది, ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో 1537 మంది, సైన్స్ ఒలంపియాడ్ లో 1323 మంది, జీకే, సోషల్ ఒలంపియాడ్లో 899 మంది, అర్థమెటిక్ ఒలింపియాడులో 818 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు ఎంపిక అయ్యారని తెలియజేశారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ఫిబ్రవరిలో జరగబోయే రెండవ లెవెల్ పరీక్షలకు విద్యార్థులు మంచి ప్రణాళికతో, ఉపాధ్యాయుల సహకారంతో చక్కగా శిక్షణలో పాల్గొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంత మంచి ఉత్తీర్ణత సాధించడానికి సహకరించిన శ్రీ చైతన్య మేనేజ్మెంట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్లు, ఒలంపియాడ్ పరీక్షల ఇంచార్జిలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సొంత డబ్బులు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేస్తే... బిల్లులు చేయకుండా అడ్డుకుంటున్నారు..

### -మండల సమావేశంలో రాచానుపల్లి సర్పంచ్ బండ అంజి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాచానుపల్లి పంచాయితీలో అభివృద్ధి పనులకు లక్షలాది రూపాయిలు సొంత డబ్బు వెచ్చించి అభివృద్ధి పనులు చేయిస్తే... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము చేసిన పనులకు బిల్లులు చేయకుండా స్థానిక టిడిపి నాయకులు అడ్డుకుంటున్నారని...సర్పంచ్ బండి అంజి, ఎంపీటీసీ గౌస్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జరిగిన అనంతపురము రూరల్ మండల సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్ బండ అంజి తన బాధనను వ్యక్తం చేశారు.పంచాయితీ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుంచి నిధుల రాకపోయిన లక్షలాది రూపాయిలు సొంత డబ్బు పెట్టి అభివృద్ధి పనులు పూర్తి చేశానని, బీఎన్ఆర్ కాలనీలో ప్రజల సురక్షిత మంచినీరు అందించడానికి వాటర్ప్లాంట్ కూడా ఏర్పాటు చేశానని తెలిపారు. తన స్వార్థం కోసం డబ్బులు ఖర్చుపెట్టలేదని... ప్రజల మంచి కోసమే చేశానని.. అయిన స్థానిక టిడిపి నాయకులు ఉద్దేశపూర్వకంగా అధికారులపై ఒత్తిడి తెచ్చి నన్ను దెబ్బతియడానికి బిల్లులు రాకుండా చూస్తున్నారని తెలిపారు. బీఎన్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన వాటర్ప్లాంట్ను పంచాయితీ అధికారులు స్వాధీనం చేసుకుని...మిషన్లకు మరమ్మత్తులు చేపట్టి... ప్రజలకు సురక్షిత మంచినీరు అందించాలని సర్పంచ్ బండ అంజి తెలియజేశారు.

## ఎంపీడీవో పై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### - ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్

**అనంతపురము రూర్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలోనే ఎంపీడీవో జవహర్ బాబుపై అతని చాంబర్లోనే తాళాలు వేసి భౌతికంగా దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీ పంచాయతీ కార్యదర్శులు సమాఖ్య అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అరుణ్, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అభిదుల్ల, మల్లి కార్జున రెడ్డి, డొక్కా కృష్ణ, రవి కుమార్లు శనివారం ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీ నాయకులకు ఏదైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ అధికారులతో సామరస్యంగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి తప్ప విధి నిర్వహణలో ఉన్న అధికారులపై.. ప్రభుత్వ కార్యాలయంలో చొరబడి తాళాలు వేసి దాడులకు పాల్పడడం అమానుషమన్నారు. ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భౌతిక దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి న్యాయస్థానంలో శిక్షలు పడేలా పోలీసులు వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అధికారులకు రక్షణ కల్పించాలని ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య డిమాండ్ చేస్తోందని వర్ల శంకర్ తెలిపారు.

## బిసి భవన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలో బిసి భవన్ ఏర్పాటు చేయాలని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకేనరేష్ ఆధ్వర్యంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కి తన కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సాకేనరేష్ మాట్లాడుతూ.. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు బిసి భవన్ లేదని దీని ద్వారా అనేక ప్రాంతాలనుంచి వస్తున్న బీసీలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థలాన్ని పరిశీలిస్తున్నామని తొందరలో బిసి భవన్ నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, బిసి నాయకుడు డి. కె. రామలింగ, శ్రీనివాసులు, మనోజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ముని శాపంతో చంద్రబాబు నిజాలు మాట్లాడరు..

### - అందుకే విద్యుత్ చార్జీల పై అసత్యాలు - మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ విమర్శలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ముని శ్యాపంతో సీఎం చంద్రబాబునాయుడు నిజాలు మాట్లాడరని, అందుకే విద్యుత్ చార్జీల పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మైనార్టీవిభాగం, ఎస్సి సెల్, ట్రేడ్ యూనియన్,ఆర్టీఐ అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్,నరసింహులు,ఓబిరెడ్డి, శ్రీనివాసరెడ్డిలు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ 6 నెలల కూటమి పాలనలో ప్రజలపై రూ.15వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపారన్నారు. విద్యుత్ చార్జీల బాదుడు పై వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన ప్రజా మద్దతు తో విజయవంతం కావడంతో ఓర్వలేని టీడీపీ నేతలు చార్జీల పెంపునకు జగన్ మోహన్ రెడ్డి కారణమంటూ విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు సీఎంగా ఉన్నది చంద్రబాబు నాయుడు అని వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కాదు అన్నది టీడీపీ నేతలు గుర్తించాలన్నారు.వాస్తవాలు టీడీపీ నేతలు గ్రహించాలని,ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీల ను తగ్గిస్తాను




అన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.లోపాలు ఉంటే చంద్రబాబును ప్రశ్నించాలని సూచించారు. ఎవరూ అందించని పాలన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అందించారని గుర్తు చేశారు.తొలి సంతకాలకు చంద్రబాబు నాయుడు విలువ లేకుండా చేశారని మెగా డిఎస్సి దగా డిఎస్సి చేశారని విమర్శించారు.సూపర్ సిక్స్ హామీలు ఆటర్ ఫ్లాప్అయ్యాయని బాబు పాలనలో బాదుడు గ్యారెంటీఅయ్యిందని విమర్శించారు.నరసింహులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిల పేరిట విద్యుత్ కనెక్షన్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దళితులను మోసం చేస్తున్నారని దళితుల ఇళ్ళు కూల్చివేసిన హోంమంత్రి మాట్లాడలేదని విమర్శించారు. ఓబిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో విద్యుత్ చార్జీలు పెంచి ఉంటే కూటమి నేతలు రద్దు చేయాలన్నారు.కూటమి పాలనలో కార్మికులకు ఉపాధి లేదని సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుంటే పోరాడుతామని హెచ్చరించారు.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూటమి నేతలు చెప్పిన మాటలు అంతా విన్నారని,జగన్ పై నిందలు వేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు మిమ్మల్ని ఎన్నుకోవడమే ప్రజలు చేసిన పాపమా అని ప్రశ్నించారు. సమావేశంలో వైసీపీ మైనార్టీ నాయకులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాప్తాడు నియోజకవర్గం మహా సభ అనంతపురం సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్యదర్శివర్గ సభ్యులు రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ అధ్యక్షులు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ మాట్లాడుతూ... వెనుకబడిన జిల్లాల నిరుద్యోగులకు ఏ ప్రభుత్వం వచ్చిన తీవ్ర అన్యాయం జరుగుతుందని చదువుకున్న విద్యార్థులకు సరైన ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లేక జిల్లాల నుండి వలసలు పోతున్నారని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాజీ ఏ ఐ వై ఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ యువతకు ఉపాధి దొరకకపోవడంతో దేశంలో ప్రతి రోజు 40 నుంచి 45మంది వరకు నిరుద్యోగులు స్వయం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. నూతన పరిశ్రమలలో యువతకు ఉపాధి, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చేయాలని కోరారు. అనంతరం ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం నూతన సమితి అధ్యక్షుడు హరీష్, ఉప్పధ్యక్షులు మధు,గురు మోహన్, మణికంఠ, ప్రధానకార్యదర్శి గా ధనుజయ, సహాయ కార్యదర్శిలు శ్యామ్ ప్రసాద్, వంశీ, చందు 15 మంది తో కౌన్సిల్ సభ్యులను ప్రతిపాదన చేశారు,సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి సనప రామకృష్ణ, మాజీ ఏ ఐ వై ఫ్ నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓపై దాడి హేయమైన చర్య

**- దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి**

**- ఎంపీడీఓ కార్యాలయం ముందు నిరసన తెలిపిన ఉద్యోగులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీఓ జవహర్ బాబు పై దాడికి పాల్పడిన సుదర్శన్ రెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ కొండన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . జవహర్ బాబుపై జరిగిన దాడికి నిరసనగా శనివారం మండల పరిషత్ కార్యాలయం మరియు మండలం లోని అన్ని సచివాలయాల ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం. కొండన్న మాట్లాడుతూ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి పై దాడికి పాల్పడడం అమానుషం అన్నారు. దాడికి పాల్పడిన నిందితులపై వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి బాదితుడిని పరామర్శించి నిందితులపై తగు చర్యలు గైకొంటామని హామీ ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సుదర్శన్ రెడ్డి పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి

విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపీడీఓ పై దాడికి పాల్పడిన వైకాపా నాయకుడు సుదర్శన్ రెడ్డి పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు వెంకట రమణ (బాబు) శనివారం విడుదల చేసిన ఓ ప్రకటన లో డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం లో అధికారులతో సమన్వయం తో మెలగాలని హితవు పలికారు. అధికారుల పై దాడి చేసిన వారిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు .

## నార్పల అభివృద్ధి ప్రతి ఒక్కరు నడుం బిగిద్దాం

**- విద్యా, వైద్యానికే శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ మొదటి ప్రాధాన్యత**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశ హాలు ప్రారంభించిన బొందలవాడ శివకృష్ణచౌదరి**



**నార్పల,మేజర్ న్యూస్ :** మెరుగైన విద్యా, వైద్యం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ పని చేస్తుందని బొందలవాడ శివకృష్ణచౌదరి పేర్కొన్నారు. నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యాశాలలో శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సమావేశపు మందిరాన్ని ఆ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివకృష్ణచౌదరి ప్రారంభించారు. ముందుగా ఆయన ఆసుపత్రి వద్దకు రాగానే ప్రజలు, వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా శివకృష్ణచౌదరి మాట్లాడుతూ మండలంలో అనేక మంది యువత ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగుల మిగిలిపోతున్నారని. వీరి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా త్వరలోనే మండల కేంద్రంలో ట్రస్ట్ ఆఫీస్ నిర్మించి ఉచితంగా వివిధ రకాల ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షల శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి యువతను తీర్చి దిద్దుతామని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసౌకర్యాలు అందించేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా మేమున్నామంటూ శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ బృందం ముందుంటుందని తెలియజేశారు. బి.పప్పూరు ప్రభుత్వ వైద్యాశాలల్లో మాతృసురక్ష ద్వారా దాదాపు 6 సంవత్సరాల నుండి గర్భిణీ మహిళలకు ఉచిత భోజనం, ఆసుపత్రిల్లో మౌలిక సదుపాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంతో సమానంగా శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, రంగాపురం సర్పంచ్ కుళ్లాయప్ప, బలిజ సంఘం అధ్యక్షులు ఇండ్ల రంగనాథ్, మాజీ ఎంపిటిసీ సభ్యులు ఆకుల లోకనాథ్, పోస్ట్ పుల్లారెడ్డి, యంగ్ ఇండియా నాగభూషణ, గూగూడు లక్ష్మిరెడ్డి, నరసాపురం శ్రీరామ్ చౌదరి, చామలూరు శ్రీనివాసులు, బండ్లపల్లి శేషానందరెడ్డి, పసుపులేటి లక్షినారాయణ, పప్పూరు శ్రీనివాసులు, గొల్లపల్లి పోతులయ్య, గూగూడు నరసింహుడు, సిద్దరాచర్ల నాగభూషణ, కొట్టాల సతీష్, జగదీష్ చౌదరి, ఇండ్ల రాము, శివప్రసాద్, బుడెన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబా అనుగ్రహంతో పెరిగిన మహావృక్షమే ఎస్ఎస్ బిఎన్

**- 80వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి - పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సాయిబాబా అనుగ్రహంతో పెరిగిన మహావృక్షమే ఎస్ఎస్బిఎన్ విద్యాసంస్థలని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం డిగ్రీ కళాశాలలో 80 వార్షికోత్సవాలకు సంబందించి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ముందుగా కళాశాల ఆవరణంలో ఏర్పాట్లను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ... 80 సంవత్సరాల క్రితం స్థాపించిన విద్యాసంస్థ దినదినాభివృద్ధి చెంది మహావృక్షంగా మారిందన్నారు. పాఠశాల అనంతరం జూనియర్ కళాశాల, డిగ్రీ, మీ స్థాయికి విద్యాసంస్థ చేరడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇలాంటి విద్యాసంస్థలో విద్యనభ్యసించిన పలువురు పూర్వ విద్యార్థులు ఉన్నతస్థాయిలో స్థిరపడ్డారన్నారు. కొంత మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ఉన్నారన్నారు. వారందరికి ఆహ్వానం పంపడం జరిగిందన్నారు. విద్యాసంస్థ స్థాపించి 80 సు వత్సరాలు గడిచిన నేపథ్యంలో అప్పటి ఆధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత అధ్యాపకులంతా కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నామన్నారు. ఇందుకు సంబందించి భారీస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. వేల సంఖ్యలో హాజరవుతున్న ఈ కార్యక్రమంలో భోజన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనవరి 145 వ తేదీలలో మూడ్రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు భారీ స్థాయిలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు హాజరవుతున్నాదన్నారు. కావున పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసించి రాష్ట్రం, దేశం నలుమూలాం స్థిరపడిన అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి నుండు వేణుగోపాల్, కోశాధికారి చంద్రశేఖర్ గుప్తా, ప్రిన్సిపల్ ప్రభాకర్ రాజు, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చౌకగా భూముల కొనుగోలుకు కార్పొరేట్ దళారులు ప్రవేశిస్తున్నారు

**- చిన్న, సన్న కారు రైతులు మోసపోవద్దు... అప్రమత్తంగా ఉండాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో చిన్న, సన్న కారు రైతుల భూములను కాజా చేయడానికి చేయడానికి సోలార్, గాలిమర్ల ఏర్పాటు పేరుతో ఆదాని కార్పొరేట్ దళారులు రైతులకు ఎకరానికి రూ 30 వేలు ఇచ్చి ,20 సం అగ్రిమెంట్ చేసుకుంటామని , రైతులను మభ్యపెడుతున్నారని, ఈ విషయంపై రైతులు జాగ్రత్త వహించాలని , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ కోరారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, జిల్లా కార్యదర్శి సి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ... భూములను కార్పొరేట్ రంగానికి 20 సం లీజు రాసిన తర్వాత వారు ఆ పత్రాలను బ్యాంకులో రుణాలు తీసుకొని సోలార్, గాలిమరలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. అనంత,సత్యసాయి, కర్నూలు జిల్లాల్లో ప్రైవేట్ కంపెనీ లో దళారులు ప్రవేశించార న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్, గాలిమర్లకు 50 శాతం రాయితీ కూడ ఇస్తోందన్నారు. అనంత జిల్లా లోహార్టికల్చర్ హబ్బును ముందుకు తీసుకుపోవడానికి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించి విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసి కార్గో విమానాలు ద్వారా పండించిన పండ్లను ఇతర రాష్ట్రాలు తీసుకోపోవడానికి కార్యాచరణ కూడ చేపడుతోందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు అవుతుందని తద్వారా 3860 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ఈ విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, కావున ఈ దశలో రైతులు భూములు కోల్పోవద్దని కార్పొరేట్ ప్రైవేట్ కంపెనీలకు వ్యవసాయ భూములు ఇవ్వొద్దని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా హంద్రీనీవా రెండో దశ కాంక్రీట్ లైనింగు పనులు చేయడానికి నిధులు మంజూరు చేసిందన్నారు. దీనివలన భూగర్భ జలాలు అడుగంటి పోతాయని, వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటాయని, కావున తక్షణమే రైతు సంఘాలతో రాజకీయ నాయకులతొ,జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో అఖిలపక్షం వేసి చర్చించాలన్నారు. రైతు సంఘాలు నాయకుల సలహాలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జాఫర్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సమానంగా స్వేచ్ఛగా జీవించాలి

## – ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి – పౌర హక్కుల దినోత్సవ సభలోజిల్లా ఎస్పీ వి.రత్న



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రతి వ్యక్తి సమాజంలో స్వేచ్ఛగా సమానత్వంతో జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న సూచించారు. శనివారం పట్టణంలోని నిజాం వలి కాలనీ అన్ని వర్గాల ప్రజలతో పౌర హక్కుల దినో త్సవం సందర్భంగా సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా ఎస్పీ బి రత్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ వీ. రత్న మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా లో కొన్ని నెలలుగా పౌర హక్కుల దినోత్సవం అన్ని శాఖల అధికారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజల మధ్య అసమానతలు తొలగిపోయి నప్పుడే సామాజిక వివక్ష తొలగిపోతుందని అభిప్రాయ పడ్డారు.ప్రభుత్వ పరంగా ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి అందుకు సమానంగా స్వేచ్ఛగా జీవించడానికి ప్రభుత్వం కల్పించిన పథకాల గురించి ప్రజలకు వివరించారు.నిరక్షరాస్యత, పేదరి కంతో వెనుకబడిన ప్రజలకు పౌర హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కల్పించాలన్నారు. సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు పీడన నిరోధక హక్కు, విద్యా సాంస్కృతిక హక్కులను కాపాడుకోవాలంటే పౌరులు భారత రాజ్యాంగం లోని ముఖ్యమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.నేటి సమాజంలో రకరకాల నేరాలు జరుగుతున్నాయని వాటిని ఎలా ఎదుర్కోవాలో వాటి పట్ల మహిళలు, చిన్నారులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎస్పీ సూచిం చారు. పౌరులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు. భారతదేశంలో పౌర హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో వివిఎస్ శర్మ, డి.ఎ స్.పి. శివన్నారాయణ స్వామి లు మాట్లాడు తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వపరంగా వచ్చే పథకాలు అందరికీ సమానంగా అందే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కాలనీలో వున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్పీ కాలనీలో ప్రజలతో మమేకమై అన్ని ప్రాంతాలను పరిశీలించి వారి సమస్యలన్నీ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఆర్డిఓ వివిఎస్ శర్మ,డిఎస్పి శివన్నారాయణ స్వామి, పట్టణ సీఐ నారాయణరెడ్డి , రూరల్ సిఐ నాగేంద్ర, తాసిల్దార్ మురళీ కృష్ణ, ఎంపీడీవో పోలప్ప, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, ఎస్సై బాబ్జాన్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

### క్షమా, శత్రువులను ప్రేమించుమన్నా

# లోక రక్షకుడు యేసయ్య

## – రెడ్డివారి నెహెమ్యా నాగరాజు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** భగవంతుని సృష్టిలో అందరూ సమానమని, ఎంత పవిత్రంగా జన్మించాము అంతే పవిత్రంగా పరలోకము లోని ప్రభువు చెంతకు చేరాలని, ప్రతి ఒకరు మనము ఎవరు, ఎలా ఎలా సృష్టించబ డ్డాము, ఎక్కడికి వెళ తాము తెలుసుకోవా లని, ప్రతి వ్యక్తి పట్ల ప్రేమ క్షమాగుణం కలిగి ఉండాలని, శత్రువులను సైతం ప్రేమించాలని బోధిం చిన దైవదూత యేసయ్య అని ఏసు కృపా మందిరం వ్యవస్థాపకులు, అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ప్రబోధించారు. శని వారం మండల పరిధిలోని గాండ్ల వారి పల్లి లో యేసు కృపా మినిస్ట్రీస్ రాచాను వారిపల్లి వారి ఆధ్వ ర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించిన రెడ్డి వారి నేహేమ్యా నాగరాజు మాట్లాడుతూ ఈ లోకంలో ఉన్న ప్రజలను పాపముల నుండి రక్షించడానికి యేసు ఈ లోకానికి వచ్చాడని, పొరుగు వారిని ప్రేమించాలని, పేదవారికి సహాయం చేయాలని ఏసు బోధించారన్నారు, మన జీవనములో తెలిసి తెలియక చేసిన పాపములను తన రక్తంతో శుద్ధి చేశార న్నారు. మనలోని చెడు స్వభావములను వీడి పరలోకములోని మన ప్రభు వద్దకు పరిశుద్ధాత్మల తో చేరుకోవడానికి యేసు మార్గమన్నారు. జీవమును మార్గ మును నేనే అని ప్రకటించారన్నారు.

అభాగ్యులకు అనాధలకు సేవ చేసిన భగవంతునికి సేవ చేసినట్లే అన్నారు. చీకటిలో ఉన్న వారిని దేవుని కుమారుడు వెలుగులోనికి నడిపిం చడానికి, ఏసుక్రీస్తును ప్రభువు ఈ లోకానికి పంపాడు అన్నారు. మనలను ఆశీర్వదించ డానికి, మానవాళి సంతోషం ఇవ్వడానికి, ఏసుప్రభు ఈ లోకానికి వచ్చాడని అన్నారు. పాపులను తన రక్తంతో శుద్ధి చేశార న్నారు. భగవంతుని సృష్టిలో అందరూ సమానమని అన్నారు. యేసు కృపా మందిరం కాపరి నవీన్ కుమార్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమ స్వరూపు డని, జీవుని పరలో కానికి పరిశుద్ధంగా పంపించడానికి వచ్చాడని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ లోని చెడు స్వభావన తొలగించుకొని పరలోకములో ఉన్న మన గమ్యం చేర్చి మార్గం ఏసు అన్నారు.

ప్రతి ఒక్కరూ మనము ఎవరు, ఎవరు సృష్టించారు. ఎక్కడికి వెళతాము అని తెలుసుకొని మన ఆత్మను పరిశుభ్రంగా భగవంతునికి చేర్చేలా నడుచుకోవాలన్నా, ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో భాగంగా గ్రామంలోని 85 మంది నిరుపేదలకు మిఠాయిలు, చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చిన్నప్ప య్య, రెడ్డివారి కోనయ్య, వేమ నారా యణ, పార్నపల్లి చంద్రప్ప, పెద్ద నాగ య్య, శివ, లలితమ్మ, సిస్టర్ లీనా దేబోరా, పాస్టర్ ఫిలిప్, సిస్టర్ అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# వైసీపీ కార్యకర్త మృతి.. పలువురు నివాళులు

తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రకాష్ నగర్ కు చెందిన వైసిపి కార్యకర్త జి.ప్రసాద్ (46) శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్, మండల కన్వీనర్ ఫయాజ్ అహ్మద్, దివాన్ వలి, రమేష్ సుభహాన్, ప్రభ వర్ధన్,కుమార్, మౌలా, హరి, శ్రీనివాస్ తదితరులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియ జేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన వైసిపి నాయకుడు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని బాలేపల్లి దండాలు చెందిన వైసిపి కార్యకర్త రమేష్ నాయక్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శనివారం నల్లచెరువు మాజీ సర్పంచ్ మండెం రవికుమార్ రెడ్డి బాధితుడిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తక్షణ సాయంగా 2 16,000 అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.కదిరి వైసిపి సమన్వయకర్త పిఎస్ మక్బుల్ అహ్మద్ ఆదేశాల మేరకు గాయపడిన రమేష్ నాయక్ పరామర్శించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు.

## ఇమ్మ్యునేషన్ కార్యక్ర మాన్ని తనిఖీ చేసిన డాక్టర్ నాగేంద్ర నాయక్



తలుపుల, మేజర్ న్యూస్ : మండలంలోని హై రిస్క్ ఏరియాలో ఉన్నగర్భవతులకు, చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు (వ్యాక్సినేషన్) అందినవా? లేదా? అని, జిల్లా ఇమ్మినై జేషన్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.తల్లులు, గర్భవతులతో మాట్లాడి, వైద్య సేవల గురించి ఆరాతీయడం జరిగింది. వారి దగ్గర ఉన్న హెల్త్ కార్డులను వెరిఫై చేయడం జరిగింది. వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అంతేకాక డి ఐ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్, గర్భవతులకు, తల్లులకు వ్యాధి నిరోధక టీకాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు సూపర్వైజర్ రామ మోహన్, శంకరమ్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ఏఎన్ఎం పుష్ప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడుగా షేక్ బాబ్జాన్



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా షేక్ బాబ్జాన్ ని ఎన్నుకున్నట్లు బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఆర్వో ఉత్తమ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్,మండల ఎన్నికల అధికారి వెంకటేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు శరత్ రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మైనుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అధ్యక్షు డిగా ఎన్నికైన షేక్ బాబ్జాన్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గురివిరెడ్డి, రామ్మోహన్,పార్టీ సీనియర్ నాయకులు కె వెంకటరమణ, లక్ష్మినర్సు, మోహన్ రెడ్డి, సమీవుల్లా ,జయరాం,చాంద్ బాషా, మహేష్, రవి, నాగార్జున నాయుడు తదితర నాయకులు పాల్గొ న్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలం లోని మల్లాపురం గ్రామానికి చెందిన చౌడప్ప అనే వ్యక్తి శనివారం అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తుండగా పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్ తెలిపారు. జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ , జిల్లా సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు కర్ణాటక మద్యం అక్రమ రవాణా పై దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే మల్లాపురం గ్రామానికి చెందిన చౌడప్ప తన ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న 103 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే తన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి, నిందితుడి పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ పవన్ , సిబ్బంది పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.

# ప్రజ్ఞా వికాస పరీక్షను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

### ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంగా జనవరి 5వ తేదీ పరీక్ష

### బాగా చదవండి... పరీక్షలకు సిద్ధం కండి - ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా మండల స్థాయిలో భారత విద్యార్థి ఫెడరేషన్, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రజ్ఞా వికాస పరీక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు, మండల అధ్యక్షులు నందు, యుటిఎఫ్ సహ కార్యదర్శి రామప్ప చౌదరి, యుటిఎఫ్ ప్రతినిధి సంజీవ్ తెలిపారు. శనివారం స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజ్ఞా వికాస పరీక్షకు సంబంధించి కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి పరీక్షలు ఎంతో కీలకమని, ఎంతటి మేధావులైన ఉత్తీర్ణత చదువు ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. ఇలాంటి కీలకమైన పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్ల, భయాందోళనలకు గురికాకుండా వారిలో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పదో తరగతి విద్యార్థులకు ప్రజ్ఞా వికాస పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ప్రజ్ఞా వికాస పరీక్షను ఒక అవకాశంగా భావించి, ఇందులో తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఇందులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీ జిల్లా స్థాయి బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు జనవరి 5 వ తేదీ లోపు రూ 30 లు చెల్లించి, తమ పేర్లు నమోదు చేసుకుని హాల్ టికెట్ తీసుకోవాలని అన్నారు. ఈ పరీక్ష పత్రంలో అన్ని సబ్జెక్టుల పైన ప్రశ్నలు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఓఎంఆర్ షీట్ విధానంలో ఉంటాయని గుర్తు చేశారు. సబ్జెక్టుల వారీగా మార్కులు గణితం 20, సోషల్ స్టడీస్ 20, ఇంగ్లీష్ 20, ఎన్.ఎస 10, పి.ఎస 10, తెలుగు 10, హిందీ 10 మొత్తం కలిపి 100 మార్కులకు పరీక్ష ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష రాసే విద్యార్థులు ఈ ఫోన్ నెంబర్లను 8179641653, 6305200875 సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రాజశేఖర్, రఘు, శ్రీనివాస్ గుప్తా, రాజశేఖర్, బండయ్య, ఇస్లాం భాష, ఎస్ఎఫ్ఐ నాయకులు చిరంజీవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఓ రాంప్రసాద్ రావుపై సమగ్ర విచారణ జరిపి అతనిపై చర్యలు చేపట్టాలి

### - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ఏరియా హాస్పిటల్ ఏవో రాంప్రసాద్ రావు చేస్తున్న వికృత చేష్టలు, అతని అవినీతి మీద విచారణ చేయడానికి వస్తున్న డాక్టర్ టీఎన్ దివాకర్‌కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు శనివారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏవోగా పనిచేస్తున్న రాంప్రసాద్ వికృత చేష్టలు, మహిళలను లైంగిక వేధింపులు, అవినీతి పాల్పడుతూ మరియు సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ, మహిళా డాక్టర్లను ఏక వచనముతో సంబోధించడం ఇతను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న రూముకు కాంట్రాక్ట్ మహిళా సిబ్బందిని రోజు రూమ్ కు వచ్చి నాతో కలిసి మాట్లాడి వెళ్లాలని, నేను పిలిచినప్పుడు రూమ్ లోనికి వచ్చి కూర్చొని నాతో మాట్లాడాలని మహిళా సిబ్బందిని వేధించడం జరుగుతుందన్నారు. ఏవో రాంప్రసాద్ ఇంత అరాచకంగా దుర్మార్గంగా కిరాతకంగా డాక్టర్లతోను, పారిశుద్ధ్య కార్మికులను, మహిళా లను లైంగిక వేధింపులకు పాల్పడుతూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, హాస్పిటల్స్ సూపర్డెంట్ ఇతని చర్యలను నియంత్రించి పై అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందడంతో, ఏరియా హాస్పిటల్ పరిపాలన అధికారి ఏవో రాంప్రసాద్ రావు మీద 26/12/2024వ తేదిన హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ అజేంద్రరావు దృష్టికి, వార్తాపత్రికలలో విస్తృతంగా రావడంతో ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సత్యసాయి జిల్లా మడకశిర ఏరియా హాస్పిటల్ సివిల్ సర్జన్ ఆర్ఎంఓ, డాక్టర్ టి ఎన్ దివాకర్‌ని విచారణ అధికారిగా నియమిస్తూ 28/12/2024 తేదీన విచారణ చేయడానికి వస్తున్నారని మా దృష్టికి సూపర్డెంట్ తీసుకుని రావడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించినందుకు అభినందనలు అని, సైకో రాంప్రసాద్ రావు మీద తూతూ మంత్రంగా విచారణ చేయకుండా సమగ్రంగా విచారణ జరిపి అతని మీద చర్యలు చేపట్టినప్పుడే ప్రభుత్వం మీద, మీ విచారణ మీద నమ్మకం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే వ్యవస్థ మీద నమ్మకం సన్నగిల్లుతున్నదని, వీటిని దృష్టిలో ఉంచుకొని నిక్కచ్చిగా విచారణ జెరిపి ఏవో రాంప్రసాద్ రావు మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇటువంటి పునరావతం కావని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు నారాయణ, భాష రాందాస్, కృష్ణ, విశ్వనాథ్, సురేంద్ర పాల్గొన్నారు.




# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు విప్లవ పార్టీలు విలీనం

**కూడేరు, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలో ఉన్న సుందరయ్య విజ్ఞాన నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు విప్లవ సంస్థలు రెండు విప్లవ పార్టీలు ఒకే వేదికగా విలీనం అవుతున్న సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం రెండు పార్టీల విలీన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు అనంతపురం జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అదేవిధంగా అఖిల భారత రైతుకుల సంఘం తరపున వెళ్లి సభలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, అనంతపురం జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ సి నాగరాజు, అఖిల భారత రైతు కూలీ సంఘం, అనంతపురం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కృష్ణ అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, కామ్రేడ్ ఇ రాయుడు, అఖిల భారత రైతుకుడి సంఘం జిల్లా కోశాధికారి, యేసు రత్నం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీరనారప్ప, అరుణోదయ సంస్కృతి సమైక్య జిల్లా కార్యదర్శి చంద్రప్ప, కామ్రేడ్ రాజేష్ అరుణోదయ సంస్థ కూడేరు మండల కార్యదర్శి, కామ్రేడ్ నాగభూషణం, కామ్రేడ్ మర్తాడు ముత్యాలు, గుంతకల్లు చికెన్ రామంజి తదితరులు హైదరాబాద్ వెళ్లి వెళ్లిన సభలో పాల్గొనడం జరిగింది.



# జాబ్ మేళాకు విశేష స్పందన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. శనివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీఎస్ ఎస్ డి సి, ఎస్.ఈ. ఈడిఏపి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఇందులో డాక్టర్ రెడ్డీస్ గ్రూప్స తో పాటు క్రెడిట్ అక్సిస్ గ్రామీణ్ ప్రతినిధులు పాల్గొని నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాబ్ మేళాకు 60మంది అభ్యర్థులు హాజరు కాగా 35 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. సంబంధిత నియమామక పత్రాలను ఎంపికైన ఉద్యోగులకు కంపెనీ ప్రతినిధులు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అష్రాఫ్ అలీ, జనరల్ హెచ్వోడి వి. నరసింహారెడ్డి, కళాశాల ప్రాంగణ నియామక అధికారి ఎస్. అలియాప్ హుస్సేన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కంపెనీ ప్రతినిధులు ప్లేస్మెంట్ ఆఫీసర్ సి మహేష్, కోఆర్డినేటర్ డీజే లక్ష్మి, పి అనిల్, సీడప్ కోఆర్డినేటర్ ఎం. నారాయణస్వామి ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టారు. పిల్లల ఆసక్తి మేరకు ఇందులో గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఈఈఈ చివరి ఏడాది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

# వినూత్న నిరసన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం నందు పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు వినూత్నంగా బేల్దారి పని చేస్తూ, కూరగాయల అమ్ముతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి జిల్లా కోశాధికారి ఆంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3580 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోర్స్ పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు బేల్దారి పని కూరగాయలు అమ్ముకున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికలలో యువగలం పాదయాత్రలో నారా లోకేష్ మేము అధికారంలో కొస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చి 8 నెలల గడుస్తా ఉన్నప్పటికీ విద్యా సంవత్సరం కూడా ప్రారంభమైన నేటికీ జీవో నెంబర్ 77 పైన ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి చలో సీఎం కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినోద్, కుమార్, వెంకట్ నాయక్, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రోహిత్, శివమణి, నాయకులు శేక్షావలి, సమీర్, రాజేష్, లక్ష్మన్న, రాజేష్ కుమార్, జయరాం, మధుసూదన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘ సభ్యులందరూ ఈకేవైసి నమోదు చేసుకోండి

### కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని సహకార సంఘం సభ్యులు అందరూ సంబంధిత సచివాలయాల్లో ఈకేవైసీ నమోదు చేసుకోవాలని శనివారం ఎంపీడీవో కుల్లాయి స్వామి విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కుల్లాయి స్వామి మాట్లాడుతు కంప్యూటర్ రేజేషన్లో భాగంగా సంఘములోని సభ్యులందరూ ఈ కెవైసి చేయించునట్లు చూడవలసినదిగా సహకార సంఘముల కమిషనర్ వారి నుండి ఉత్తర్వులు రావడం జరిగినది అని కనుక కూడేరు మండలంలోని సహకార సంఘములోని సభ్యులందరూ సంబంధిత సచివాలయాల్లో వారి యొక్క ఈ కేవైసీ పూర్తి చేయించుకొనవలసినదిగా ప్రాథమిక వ్యవసాయ సంఘ సహకార సంఘ ఇన్ చార్జ్ కే బాలాజీ తెలియజేసినట్లు భవిష్యత్తులో సహకార సంఘముల ద్వారా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలకు సంఘ సభ్యులకు ఎటువంటి ఇబ్బంది రాకూడదని ఉద్దేశంతో మన మండలము నందలి సహకార సంఘ సభ్యుల ఈ కేవైసీ చేయించవలసి ఉన్నది ఇందులో ఇప్పటివరకు 410ఈకేవైసీలు పూర్తి అయినవి అని మిగిలిన వారు ఈ కేవైసీలు సంబంధిత సచివాలయ పరిధిలోని సచివాలయ సిబ్బందిని కలుసుకొని తమ తమ ఈకేవైసీ వెంటనే చేయించుకోవలసినదిగా సంఘ సభ్యులకు కోరడమైనదని తెలిపారు.



## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

### – కేకు కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన బీసీ కాలనీవాసులు

నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ని వేణు గోపాల్ కాలనీలో 25 లక్షల సిసి రోడ్డు నిర్మాణం పూర్తి అవ డంతో వేణు గోపాల్ కాలనీవాసులు ఆనం దోత్సవంతో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ఆనందం వ్యక్తప రిచారు. కాలనీ వాసులుమాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభు త్వాలు వచ్చిన ఓట్ల కొరకు తప్పుడు హామీ లను ఇచ్చి మాట తప్పేవారని గత ఎన్నికల్లో ప్రచారం నిమిత్తం విచ్చేసిన ఇప్పటి ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ ను రోడ్డు నిర్మాణంపై అభ్యర్థన చేయడం జరిగిందని, అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటను కచ్చి తంగా నెరవేరుస్తూ రోడ్డు నిర్మాణం చేప ట్టిన కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని. కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మణి నాయుడు, లక్ష్మి నారాయణ, వేణు, కుళ్లాయప్ప, కొండప్ప, జయమ్మ, లక్ష్మి దేవి, దేవి, వెంకటలక్షుమ్మ, పార్వతి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఏయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి దుస్తులు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు మా అన్నయ్య ప్రవాస భారతీయులు శ్రీనివాసులు, వారి సతీమణి ధనలక్ష్మి వారి కుమారుడు గోకుల్ పుట్టినరోజు సందర్భంగా కోవూరునగర్ లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో చదువుతున్నటువంటి విద్యార్థులకు అన్నదాన కార్యక్రమము, అలాగే ఆరవ తరగతి చదువుతున్న 11 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలు, బిస్కెట్లు, అరటి పండ్లను ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అవసరంలో ఉన్న విద్యార్థులకు చదువుకు సంబంధించిన పుస్తకాలతో పాటు పండుగల సందర్భాలలో దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. దాతల సహకారం ఎల్లప్పుడూ విద్యార్థులకు ఉంటే వారి జీవన పరిస్థితులపై ఆలోచన ఉండకుండా.. ఏకాగ్రతలో చదివి మంచి భవిష్యత్తును అందుకుంటారని చెప్పారు. వీలున్న ప్రతి ఒక్కరు పేద విద్యార్థులకు సహాయం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సత్యాత్మానంద స్వామి వారు, కవీన్ ఆదిత్ తదితరులు పాల్గొన్నారు.

